ప్రజాశక్తి

శుక్రవారం 10 మార్చి 2023 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

# విఎంసి బడ్జెట్ రూ.1419.89 కోట్లు

- విపక్షాల నిరసనల మధ్య ఏకపక్షంగా ఆమోదం
- ఆదాయం రూ.1373.26 కోట్లు
- వ్యయం రూ.1419.90 కోట్లు
- ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సిఎం జపంతో సరి
- నీటి మీటర్లు, అవినీతి అక్రమాలపై సవాళ్లు ప్రతి సవాళ్లు
- భారాల బడ్జెట్‌పై టిడిపి, సిపిఎం ర్యాలీ
- కొండ ప్రాంతాలు, మురికివాడల అభివృద్ధికి నిధులు పెంచాలని సిపిఎం ఫ్లోర్‌లీడర్ సత్యబాబు సవరణ ప్రతిపాదన

మేయర్ రాయన భాగ్యలక్ష్మి అధ్యక్షతన జరిగిన విజయవాడ నగర పాలక సంస్థ బడ్జెట్ సమావేశ దృశ్యం; అధికార, విపక్ష సభ్యుల మధ్య వాగ్వాద దృశ్యం (అంతర్‌చిత్రంలో)

విపక్షాల వాకౌంట్లు, తీవ్ర నిరసనల నడుమ విజయవాడ నగరపాలక సంస్థ వార్షిక బడ్జెట్ ఆమోదం పొందింది. 2023-24 నూతన ఆర్థిక సంవత్సరానికి రూ.1419.89 కోట్ల అంచనాతో ప్రతిపాదించిన బడ్జెట్‌ను అధికారపక్షం ఎటువంటి సవరణలు చేయకుండానే ఆమోదించుకుంది. మేయర్ రాయన ఆదిలక్ష్మీ అధ్యక్షతన గురువారం కార్పొరేషన్ బడ్జెట్ సమావేశం జరిగింది. 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.1076.36 కోట్ల సవరణ బడ్జెట్‌నూ కౌన్సిల్ ఆమోదించింది. ఇది ప్రజాప్రయోజనానికి పూర్తి విరుద్ధమైన బడ్జెట్ అని, దీనిని తాము పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని పేర్కొంటూ ప్రధాన ప్రతిపక్షం టిడిపి కౌన్సిల్ నుండి వాకౌట్ చేసింది. బడ్జెట్ ప్రసంగం ప్రతులను టిడిపి సభ్యులు చించివేశారు. టిడిపి, సిపిఎం సభ్యుల ప్రతిపాదనలు, సవరణల తీర్మానాలు, వారి సూచనలను అధికారం పరిగణలోకి తీసుకోలేదు. ఎటువంటి చర్చ లేకుండానే, ఏకపక్షంగా బడ్జెట్ ఆమోదం పొందింది. బడ్జెట్లో భారాలు వేయడాన్ని నిరసిస్తూ, నగరానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి రావాల్సిన రూ.529.50 కోట్ల గ్రాంట్లు రాబట్టాలని డిమాండ్ చేస్తూ సిపిఎం, టిడిపి సభ్యులు నగరపాలక సంస్థ కార్యాలయ ప్రాంగణంలో ర్యాలీ నిర్వహించారు. కొండ ప్రాంతాలు, మురికివాడల అభివృద్ధికి నిధులు పెంచాలని తదితర అంశాలపై మేయర్‌కు సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు సవరణ ప్రతిపాదన అందజేసినా పట్టించుకోలేదు. నగర పరిధిలో అవినీతి అక్రమాలపై ఎంఎల్‌ఎ విష్ణు, టిడిపి ఫ్లోర్‌లీడర్ బాలస్వామి మధ్య, మంచినీటి మీటర్లపై ఎంఎల్‌ఎ విష్ణు, సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు మధ్య సవాళ్లు, ప్రతి సవాళ్లు సాగాయి.

(పూర్తి వివరాలు 2వ పేజీలో)

- విఎంసి బడ్జెట్ రూ.1419.89 కోట్లు
- ఆదాయం రూ.1373.26 కోట్లు
- వ్యయం రూ.1419.90 కోట్లు
- రెవెన్యూ ఆదాయం రూ.859.12 కోట్లు
- రెవెన్యూ ఖర్చు రూ.697.74 కోట్లు
- సవరించిన బడ్జెట్ అంత్య నిల్వ రూ.311.99 కోట్లు
- 2022-23 సవరణ బడ్జెట్ రూ.1076.36 కోట్లు

## భారాలు లేని బడ్జెట్ : మేయర్ రాయన భాగ్యలక్ష్మి

ఎటువంటి పన్నుల భారాలు పడకుండా పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టాం. నగర సమగ్రాభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని నిధుల లభ్యత ఆధారంగా బడ్జెట్ రూపకల్పన జరిగింది. అన్ని ప్రాంతాల అభివృద్ధే ధ్యేయంగా పలు అభివృద్ధి పనులతోపాటు ప్రజారోగ్యం, పచ్చదనం, పరిసరాల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇచ్చాం.

## వాస్తవాలను తప్పుదారి పట్టిస్తున్న విపక్షాలు : ఎంఎల్‌ఎ విష్ణు

వాస్తవాలను తప్పుదారి పట్టించడానికి విపక్షాలు బడ్జెట్ సమావేశాలను ఉపయోగించుకున్నాయి. విపక్షాల వాస్తవ అంచనాలపై అభివృద్ధికరమైన, ఆరోగ్యకరమైన సూచనలు, సలహాలు ఇవ్వాలి. టిడిపి అధికారంలో ఉన్నప్పుడు నగరాభివృద్ధిని పట్టించుకోలేదు. ప్రస్తుత బడ్జె జనరంజకమైనది.

## వాస్తవిక బడ్జెట్ : వైసిపి ఫ్లోర్‌లీడర్ అరవ వెంకట సత్యనారాయణ

వాస్తవిక బడ్జెట్ రూపకల్పన జరిగింది. గత ప్రభుత్వ హయాంలో అంకెల గారడీ

మాత్రమే జరిగింది. ఎన్నో అభివద్ధి పనులు చేస్తుంటే, ఓర్వలేక విపక్ష సభ్యులు విమర్శలు చేస్తున్నారు. మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం చెత్త పన్ను రూ.200 విధిస్తే, మేము అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.30లకు తగ్గించాం. డిప్యూటీ మేయర్లు బెల్లందుర్గ, ఆవుతు శ్రీశైలజ మాట్లాడుతూ బడ్జెట్‌పై విపక్ష నేతల అవాస్తవాలు మాట్లాడం సరికాదన్నారు.

## భారాల బడ్జెట్ : టిడిపి ఫ్లోర్‌లీడర్ నెలిబండ్ల బాలస్వామి

ఆస్తి పన్ను దగ్గర నుంచి నీటి మీటర్లు, చెత్త పన్ను వరకు ఇలా అన్ని రకాల పన్నులు పెంచే భారాల బడ్జెట్‌ను వైసిపి ప్రవేశపెట్టింది. ప్రజాధనం దుర్వినియోగం చేసే విధానాలు దీనిలో ఉన్నాయి. కొండ ప్రాంతాలు, మురికివాడల అభివృద్ధికి నిధులు కేటాయింపులు లేవు. రాజీవ్ గాంధీపార్కును వ్యాపార కేంద్రంగా చేశారు.

## కమ్యూనిస్టుల హయాంలో పన్నుల్లేని పాలన : సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు

కమ్యూనిస్టుల హయాంలో ప్రజలపై పన్నుల భారం మోపకుండా పాలన సాగించాం. ఇప్పుడు వైసిపి ప్రవేశపెట్టిన బడ్జెట్‌తో ప్రజలపై అనేక భారాలు పడతాయి. రూ.104 కోట్ల ఆస్తి పన్ను, రూ.30 కోట్లు చెత్త పన్ను, రూ.26 కోట్ల మంచినీరు, డ్రైనేజి ఛార్జీలు వంటి భారాలు ప్రజలపై వేస్తున్నారు. రూ.289 కోట్లు స్టామ్ వాటర్ డ్రైనేజి నిధులను బడ్జెట్లో చూపలేదు. డిసెంట్ నోట్, సవరణల తీర్మానం ఇచ్చినా పరిగణలోకి తీసుకోలేదు. టిడ్కో గృహాలు, జగనన్న ఇళ్లు, భారాలపై సిపిఎం రాజీలేని పోరాటం చేస్తుంది.

## ఆగస్టు నుండి మెడికల్ అడ్మిషన్లు : కలెక్టర్ రంజిత్ బాషా

భవనాలను పరిశీలిస్తున్న కలెక్టర్ రంజిత్ బాష

**ప్రజాశక్తి - మచిలీపట్నం రూరల్ :** మచిలీపట్నం మెడికల్ కళాశాలలో ఈ విద్యా సంవత్సరం నుండే అడ్మిషన్లు ప్రారంభిస్తామని కృష్ణాజిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి ఆగస్టు నాటికి 150 సీట్లకు అడ్మిషన్లు జరుగుతాయని తెలిపారు. గురువారం ఆయన మచిలీపట్నం సమీపంలో నూతనంగా చేపట్టిన మెడికల్ కళాశాల భవన నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. జరుగుతున్న పనుల పట్ల సంతప్తి వ్యక్తంచేశారు. లెక్చర్ గ్యాలరీ బ్లాక్, తరగతి గదులు, ప్రయోగశాల బ్లాక్, డిపార్ట్‌మెంటల్ బ్లాక్, అడ్మినిస్ట్రేటివ్, అకడమిక్ అండ్ ఎగ్జామినేషన్ బ్లాక్‌లను పరిశీలించారు. ఇఇ మెండు లింగం నాయుడు, ప్రిన్సిపల్ డాక్టర్ విజయకుమారి, జిజిహెచ్ సూపరింటెండెంట్ ఘంటా వరప్రసాద్, మెగా సంస్థ సీనియర్ ప్రాజెక్ట్ మేనేజర్ జగదీష్, మున్సిపల్ కమిషనర్ చంద్రయ్య పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఆడిట్ పూర్తి చేయాలి : ఏలూరు ఆర్‌డిడి చిన్నపరెడ్డి

**ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి :** స్థానిక సంస్థల ఆడిట్ పరిశీలనకు సంబంధించిన వార్షిక లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని ఏలూరు రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ స్టేట్ ఆడిటర్ చిన్నపరెడ్డి జిల్లా ఆడిట్ అధికారులను ఆదేశించారు. 2022-23 ఆర్థిక సంవత్సరానికి స్థానిక సంస్థల ఆడిట్ పరిశీలనపై మచిలీపట్నం చిలకలపూడిలోని జిల్లా ఆడిట్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో ఆయన గురువారం సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని 497 గ్రామ పంచాయతీల్లో, పెడన, ఉయ్యూరు, గుడివాడ మున్సిపాల్టీల్లో ఆడిట్ పరిశీలన పూర్తయిందని జిల్లా ఆడిట్ అధికారి ముల్లార్ వివరించారు. మచిలీపట్నం నగరపాలక సంస్థ, వైఎస్ఆర్ తాడిగడప మున్సిపాల్టీలకు సంబంధించిన ఆడిట్ నిర్వహించాల్సి ఉందని తెలిపారు. సకాలంలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకున్నట్లు వివరించారు. ఈసమీక్షలో ఆడిట్ కార్యాలయ అధికాలు పాల్గొన్నారు.

## నేడు ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలపై సిపిఎం, సిపిఐ ధర్నా

**విజయవాడ :** సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని, ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఉదయం 10 గంటలకు విజయవాడ ధర్నా చౌక్‌లో సిపిఎం, సిపిఐ ఆధ్వర్యాన ధర్నా నిర్వహించనున్నట్లు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. అలంకార్ సెంటర్లో ధర్నా చౌక్‌లో జరిగే ఈ ధర్నాలో ప్రజలు, ఉద్యోగులు కార్మికులు, పెన్షనర్లు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. రెండు పార్టీల రాష్ట్ర నాయకులు నిరసనలో పాల్గొంటారని తెలిపారు.

## ధన్యజీవి అల్లంశెట్టి సత్యనారాయణ

### సంస్మరణ సభలో సిపిఎం రాష్ట్ర నేత సిహెచ్.బాబూరావు

సత్యనారాయణ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సిపిఎం, ప్రజా సంఘాల నేతలు వై.నరసింహారావు, ఎం.హరిబాబు, ఎ.వెంకటేశ్వరరావు తదితరులు; మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర నాయకులు సిహెచ్.బాబూరావు (దిగువ చిత్రంలో)

**పెనమలూరు :** నమ్మిన ఆశయం కోసం చివరి వరకూ చిత్తశుద్ధితో కృషి చేసిన అల్లంశెట్టి సత్యనారాయణ ధన్యజీవి అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్. బాబూరావు అన్నారు. సిపిఎం మాజీ సభ్యులు, పార్టీ శ్రేయోభి లాషి, సిఐటియు నాయ కులు, బిఎస్‌ఎన్‌ఎల్ రిటైర్డ్ డిజిఎం (అకౌంట్స్), పర్యావరణ పరిరక్షణకుడు అల్లంశెట్టి సత్యనారాయణ సంస్మరణ సభ గురువారం కృష్ణాజిల్లా పెనమలూరు మండలం పోరంకి గ్రామం ప్రభునగర్‌లోని ఆయన స్వగృహం వద్ద జరిగింది. సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు ఎ.వెంకటేశ్వరరావు ఈ సభను ప్రారంభించగా, సిపిఎం రాష్ట్ర నాయకులు ఎం.హరిబాబు అధ్యక్షత వహించారు. సభలో బాబూరావు మాట్లాడుతూ సత్యనారాయణ అవినీతిని, లంచగొండితనాన్ని సహించేవారు కాదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణకు తనవంతు కృషి చేశారని గుర్తుచేశారు. ఆయన మృతి ప్రజా ఉద్యమాలకు లోటని అన్నారు. సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు మాట్లాడుతూ నమ్మిన ఆశయాల కోసం తుదికంటా పోరాడారని కొనియాడారు. పార్టీ అభివద్ధికి తనవంతు కషి చేశారని పేర్కొన్నారు. ప్రజాసాహితి సంపాదకులు దివి కుమార్,

(మిగతా 6లో)

## భారాల బడ్జెట్‌పై టిడిపి, సిపిఎం ర్యాలీ

**ప్రజాశక్తి-విజయవాడ:** నగర ప్రజలపై రూ.173.16 కోట్లు భారాలు వేయడాన్ని నిరసిస్తూ, నగరానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి రావాల్సిన రూ.529.50 కోట్ల గ్రాంట్లు రాబట్టాలని డిమాండ్ చేస్తూ సిపిఎం, టిడిపి సభ్యులు నగరపాలక సంస్థ కార్యాలయ ప్రాంగణంలో గురువారం ర్యాలీ నిర్వహించారు. బడ్జెట్ సమావేశానికి ముందుగా "ఇటు భారాలు... అటు రావాల్సిన నిధులు" నినాదంతో ఉన్న ఫ్లెక్సీని చేతబట్టి బ్యాంక్ సెంటర్ నుంచి కౌన్సిల్ కార్యాలయానికి ర్యాలీగా వచ్చారు. భారాల బడ్జెట్‌కు వ్యతిరేకంగా నగర ప్రజలను చైతన్యపరిచి, ఉద్యమిస్తామని టిడిపి, సిపిఎం ఫ్లోర్‌లీడర్లు నెలిబండ్ల బాలస్వామి, బోయి సత్యబాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు, సీనియర్ సభ్యులు జాస్తి సాంబశివరావు, చన్నగిరి రామమోహన్‌రావు, చెన్నుపాటి ఉషారాణి, చెన్నుపాటి క్రాంతి శ్రీ, దేవినేని అపర్ణ, పొట్లూరి శివసాయి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఇటీవల గుండెపోటుతో మరణించిన ఎంఎల్‌సి బచ్చుల అర్జునుడుకి ఘన నివాళులర్పించారు. వైసిపి ఫ్లోర్‌లీడర్ వెంకట సత్యనారాయణ సంతాపం తీర్మానం ప్రవేశపెట్టారు.

## అవినీతి అక్రమాలపై విష్ణు, బాలస్వామి మధ్య సవాళ్లు

అవినీతి అక్రమాలపై అధికార ఎంఎల్‌ఎ మల్లాది విష్ణు, టిడిపి ఫ్లోర్‌లీడర్ నెలిబండ్ల బాలస్వామి మధ్య తీవ్రస్థాయిలో వాగ్వాదం జరిగింది. ఒకరికొకరు సవాళ్లు, ప్రతి సవాళ్లు విరుసుకున్నారు. టిడిపి హయాంలో టిడ్కో గృహాలు, దొంగ టిడిఆర్ బాండ్లు, స్ట్రామ్ వాటర్ డ్రైనేజి (ఎల్‌అండ్‌టి సంస్థ చేపట్టిన) తదితర వాటిల్లో అవినీతి అక్రమాలు జరిగాయని, వీటిపై ఎసిబి లేదా విజిలెన్స్ విచారణ జరిపి దోషులను కటకటాలపాలు చేస్తామని ఎంఎల్‌ఎ విష్ణు హెచ్చరించారు. టిడిపి ఫ్లోర్‌లీడర్ బాలస్వామి మాట్లాడుతూ... సెంట్రల్ నియోజకవర్గంలో విచ్చలవిడిగా అక్రమ కట్టడాల నిర్మాణం జరుగుతోందని, ఈ వ్యవహారంలో భారీగా డబ్బులు చేతులు మారుతున్నాయని, వీటిపై విచారణ జరిపే దమ్ము, ధైర్యం ఉందా అని విష్ణును ప్రశ్నించారు. దీనిపై వైసిపి సీనియర్ కార్పొరేటర్ బుల్లా విజయ్‌కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ..."మా ఎంఎల్‌ఎనే అనేంతోటిడివా, నోరు అదుపులో పెట్టుకో, దమ్ము ధైర్యం ఉంటే పబ్లిక్‌గా రా...చూసుకుందాం..." అని బాలస్వామినుద్దేశించి అనడంతో సమావేశం ఒక్కసారిగా వేడెక్కింది. సిఎం జగన్ నామస్మరణం చేయడమే తప్ప ఒక్కపైసా కూడా విఎంసికి తెచ్చే ధైర్యం వైసిపి నేతలకు లేదని బాలస్వామి తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

## కొండ ప్రాంతాలు, మురికివాడల అభివృద్ధికి నిధులు పెంచాలి

- మేయర్‌కు సవరణ ప్రతిపాదన అందజేసిన సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు

**ప్రజాశక్తి-విజయవాడ:** కౌన్సిల్ ప్రతిపాదించిన 1/556 అంశానికి సంబంధించి నిధులు పెంచి బడ్జెట్లో పొందుపరచాలని సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు మేయర్‌కు సవరణ ప్రతిపాదన అందజేశారు. కొండ ప్రాంతాల మౌలిక సదుపాయాల కల్పన కేటాయించిన నిధులను రూ.1 నుండి రూ.3 కోట్లకు పెంచాలని, మహిళా శిశుసంక్షేమం నిధులు రూ.5 లక్షల నుండి రూ.25 లక్షలకు, ఆస్పత్రుల నిర్వహణకు రూ.5 లక్షల నుండి రూ.25 లక్షలకు నిధులు పెంచాలని, ఎస్‌ఎస్‌సి విద్యార్థుల ఈవెనింగ్ తరగతులు, రిఫ్రెష్‌మెంట్ నిమిత్తం రూ.5 లక్షలు కేటాయించాలని, క్రీడా సామాగ్రి కొనుగోలుకు రూ.5 లక్షలు, ఐదు లక్షలు కోరుతూ చేసిన సవరణ ప్రతిపాదనను మేయర్‌కు అందజేశారు. అలాగే ప్రచార, ప్రకటనల ఖర్చు నిమిత్తం కేటాయించిన రూ.5 కోట్లను రూ.2.5 కోట్లకు తగ్గించాలని సూచించారు. సబ్‌వేల నిర్మాణానికి రూ.5 కోట్లు, ఆస్పత్రుల పరికరాలకు రూ.5 లక్షలు, ఎస్‌సి, ఎస్‌టి ప్రాంతాల అభివృద్ధికి రూ.10 లక్షలు, మహిళా వికాస కేంద్రాలకు రూ.25 లక్షలు, అర్బన్‌హెల్త్ సెంటర్లకు రూ.5 లక్షలు, వీధి బాలల సంక్షేమానికి రూ.3 లక్షలు, హాకర్ జోన్ల ఏర్పాటుకు రూ.2 లక్షలు కేటాయించాలని సవరణ ప్రతిపాదనలో పేర్కొన్నారు. స్వచ్ఛ భారత్ ఐఎల్‌సిఎస్ పథకం కింద సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ నిర్వహణకు రూ.50 లక్షలు, అర్బన్‌హెల్త్ సెంటర్ల నిర్వహణ, నిర్మాణానికి రూ.50 లక్షలు, కాలుష్య నియంత్రణ మండలి పనులకు రూ.కోటి, కాల్వ గట్ల సుందరీకరణ, గాంధీహిల్ ఆధునీకరణ, బుడమేరు అభివృద్ధి, వార్డు సచివాలయ ఫర్నీచర్ సదుపాయాల కల్పనకు నిధులు పెంచి వాటిని అభివృద్ధి చేయాలని కోరారు. స్ట్రామ్ వాటర్ డ్రైనేజి పథకానికి సంబంధించిన రూ.289 కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు రాబట్టి, ఈ పథకాన్ని పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

### విపక్షాల నిరసనల మధ్య

# రూ.1419.89 కోట్లతో విఎంసి బడ్జెట్ ఆమోదం

- ఆదాయం రూ.1373.26 కోట్లు, వ్యయం రూ.1419.90 కోట్లు
- రెవెన్యూ ఆదాయం రూ.859.12 కోట్లు, ఖర్చు రూ.697.74 కోట్లు
- సవరించిన బడ్జెట్ అంత్య నిల్వ రూ.311.99 కోట్లు

**ప్రజాశక్తి-విజయవాడ**

విపక్షాల వాకౌంట్లు, తీవ్ర నిరసనల నడుమ విజయవాడ నగరపాలక సంస్థ వార్షిక బడ్జెట్‌ను అధికార వైసిపి ఆమోదించింది. 2023-24 నూతన ఆర్థిక సంవత్సరానికి రూ.1419.89 కోట్ల అంచనాతో ప్రతిపాదించిన బడ్జెట్ ఆమోదం పొందింది. మేయర్ రాయన ఆదిలక్ష్మీ అధ్యక్షతన గురువారం కార్పొరేషన్ బడ్జెట్ సమావేశం జరిగింది. 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.1076.36 కోట్ల సవరణ బడ్జెట్‌నూ కౌన్సిల్ ఆమోదించింది. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత రెండోసారి బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. వచ్చే ఆర్థిక సంవత్సరానికి ఆదాయాల కింద రూ.1373.26 కోట్లు, ఖర్చుల కింద రూ.1419.90 కోట్లు చూపారు. ఫలితంగా రూ.46.64 కోట్ల మేర లోటు కనిపిస్తున్నా, 2022-23 బడ్జెట్ సవరణ అంచనాల ద్వారా రూ.311.99 కోట్ల మిగులును ప్రస్తుతం ప్రారంభ నిల్వగా చూపారు. దీంతో ఆదాయ, వ్యయాల వ్యత్యాసాల లెక్కింపు ద్వారా రూ.265.35 కోట్లను మిగులుగా చూపారు. నూతన బడ్జెట్లో రెవెన్యూ ఆదాయాల కింద రూ. 859.11 కోట్లుగా, వ్యయాలు రూ.697.76 కోట్లుగా చూపారు. క్యాపిటల్ (పెట్టుబడి) ఆదాయం రూ.444.43 కోట్లుగా, క్యాపిటల్ వ్యయం రూ.634.30 కోట్లుగా చూపారు. అలాగే డిపాజిట్లు, అడ్వాన్స్‌ల రూపంలో ఆదాయం రూ.69.71 కోట్లు చూపించగా, ఖర్చుల పద్దుల్లో లోన్ రీపేమెంట్లు కింద రూ.18.11 కోట్లు, డిపాజిట్లు, అడ్వాన్స్‌ల రూపంలో రూ.69.71 కోట్లు చూపించారు. రెవెన్యూ ఆదాయల్లో...వివిధ రకాల పన్నుల ద్వారా రూ.303 కోట్లు (35.27 శాతం), అలాగే ఆసైన్డ్ రెవెన్యూ రూపంలో రూ.44.32 కోట్లు (5.16 శాతం), టౌన్‌ప్లానింగ్, ఇతర ఆదాయాల రూపంలో రూ.62.12 కోట్లు (7.23 శాతం), లైసెన్స్ ఫీజులు, అడ్మినిస్ట్రేటివ్ ఛార్జీల రూపంలో రూ.22.62 కోట్లు (2.63 శాతం), అమ్మకాలు, అద్దెలు రూపంలో రూ.12.07 కోట్లు (1.40 శాతం), మార్కెట్, రెమ్యునరేటివ్ ఎంటర్‌ప్రైజెస్ కింద రూ.40.37 కోట్లు (4.70 శాతం), వాటర్ సప్లై అండ్ యుజిడి ఛార్జీల ద్వారా రూ.66.22 కోట్లు (7.71 శాతం), ఇతర ఆదాయాల ద్వారా రూ.308.40 కోట్లు (35.90 శాతం)గా చూపారు. మొత్తంగా రెవెన్యూ ఆదాయాల ద్వారా రూ.859.12 కోట్లు (100 శాతం) వస్తుందని అంచనా వేశారు. రెవెన్యూ ఖర్చుల కింద...జీతాల రూపంలో రూ.296.27 కోట్లు (42.46 శాతం), నిర్వహణ ఖర్చుల రూపంలో రూ.213.06 కోట్లు (30.54 శాతం), రిపేర్లు, నిర్వహణ కింద రూ.123.77 కోట్లు (17.74 శాతం), అడ్మినిస్ట్రేటివ్ చార్జీల రూపంలో రూ.56.12 కోట్లు (8.04శాతం), ఇతర ఖర్చుల కింద రూ. 8.54 కోట్లు (1.22 శాతం) చూపారు. మొత్తం రెవెన్యూ ఖర్చులు రూ.697.74 కోట్లుగా అంచనా వేశారు. వార్షిక బడ్జెట్‌ను అధికారపక్షం ఎటువంటి సవరణలు చేయకుండానే ఆమోదించుకుంది.

# విపక్షాల వాకౌట్, నిరసనలు

- బడ్జెట్ పాఠాన్ని చదువుకుంటూ పోయిన మేయర్
- ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సిఎం జపంతో సరి
- నీటి మీటర్లపై సిపిఎం ఫ్లోర్‌లీడర్, ఎంఎల్‌ఎ మధ్య వాగ్వాదం
- రాజీనామాలపై సవాళ్లు, ప్రతిసవాళ్లు

**ప్రజాశక్తి విజయవాడ**

విపక్షాల వాకౌట్లు, తీవ్ర నిరసనల నడుమ బడ్జెట్ సమావేశం ముగిసింది. ఇది ప్రజాప్రయోజనానికి పూర్తి విరుద్ధమైన బడ్జెట్ అని, దీనిని తాము పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని పేర్కొంటూ ప్రధాన ప్రతిపక్షం టిడిపి కౌన్సిల్ నుండి వాకౌట్ చేసింది. మేయర్ బడ్జెట్ ప్రసంగం ప్రతులను టిడిపి సభ్యులు చించివేశారు. సమావేశం ముగిసే దశలో ఆపార్టీ సభ్యులు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ కౌన్సిల్ నుంచి బయటకు వచ్చారు. భారాల బడ్జెట్, పొంతన లేని బడ్జెట్, పేదల బస్తీలను, కొండ ప్రాంతాల అభివృద్ధిని విస్మరించిన ఈ బడ్జెట్‌ను సవరించాలని సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు డిమాండ్ చేశారు. ఈ మేరకు అధ్యక్ష స్థానంలో ఉన్న మేయర్ వద్దకు వెళ్లి సవరణల తీర్మానం కాపీని అందజేశారు. బడ్జెట్ తీరు పట్ల తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. టిడిపి, సిపిఎం సభ్యుల ప్రతిపాదనలు, సవరణల తీర్మానాలు, వారి సూచనలను అధికార వైసిపి పాలకపక్షం కనీసంగా పరిగణలోకి తీసుకోలేదు. ఎటువంటి చర్చ లేకుండానే, ఏకపక్షంగా నూతన వార్షిక బడ్జెట్‌ను ఆమోదించుకుంది. బడ్జెట్‌పై 16 పేజీలతో రూపొందించిన సుదీర్ఘ ప్రసంగ పాఠాన్ని ఉదయం 11 నుంచి 12 గంటల వరకు అధ్యక్ష స్థానంలో ఉన్న మేయర్ చదివారు. బడ్జెట్లో అంశాలను కనీసం తరచి చూసిన పరిస్థితి లేదు. మేయర్ ప్రసంగం ఆద్యంతం రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను విజయవాడ నగరంలో ఎలా అమలు చేస్తున్నదీ వివరించి, మధ్యమధ్యలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నామస్మరణ చేస్తూ చదువుకుంటూపోయారు. నగరంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను వివరించారు. మధ్యాహ్నం 2 గంటలలోపే సమావేశాన్ని ముగించారు. గంట సమయం మేయర్ పసంగానికి పోగా, మరో రెండు గంటల వ్యవధిలోనే సమావేశం ముగిసింది. విపక్ష సభ్యుల ప్రసంగాలకు అడుగడుగునా అడ్డుతగులుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను పొగడటానికే అధికార వైసిపి సభ్యులు పరిమితమయ్యారు. విపక్ష సభ్యుల సూచనలు స్వీకరించిన పరిస్థితి లేకుండా పోయింది. రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని పదేపదే పొగుడుతూ అధికార పార్టీ ఎంఎల్‌ఎ మల్లాది విష్ణు, ఆపార్టీ కార్పొరేటర్ల ప్రసంగాలు సాగాయి. సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు ప్రసంగాన్ని వైసిపి సభ్యులు అడపా శేషు, బుల్లా విజయ్‌కుమార్, వైసిపి ఫ్లోర్‌లీడర్ వెంకట సత్యనారాయణ అడ్డుకునే ప్రయత్నం చేశారు. మంచినీటి మీటర్లను గతంలో వ్యతిరేకించిన వైసిపి....ఇప్పుడు అదేబాటలో నడుస్తూ అమృత్ పథకం కింద మధురానగర్ తదితర ప్రాంతాల్లో నీటి మీటర్లు ఏర్పాటు చేస్తోందని, దీనిని తాము పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని సత్యబాబు అన్నారు. అధికార సభ్యులు కొంగితల లక్ష్మీపతి అడ్డుతగిలి నగరంలో ఎక్కడా నీటి మీటర్లు బిగించడంలేదన్నారు. దీనిపై సత్యబాబు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ నీటి మీటర్ల ఏర్పాటు చేయొద్దని పట్టుబట్టారు. దీంతో ఒక్కసారిగా ఎంఎల్‌ఎ విష్ణు ఆగ్రహం వ్యక్తం చేస్తూ.... నీటి మీటర్లను ఎక్కడా ఏర్పాటు చేయడం లేదని, ఏర్పాటు చేస్తున్నట్లు నిరూపించలేకపోతే రాజీనామా చేస్తారా అంటూ సత్యబాబుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నీటి మీటర్ల వ్యవస్థపై సత్యబాబు అవాస్తవాలు మాట్లాడుతున్నారని ఎంఎల్‌ఎ అన్నారు. దీనిపై సత్యబాబు స్పందిస్తూ... మధురానగర్‌లో నీటి మీటర్ల ఏర్పాటును తాను స్వయంగా పరిశీలించానని అన్నారు. స్థానికులు ఈ నీటి మీటర్లను వ్యతిరేకిస్తూ తమ పార్టీ నేతలకు, తనకూ కూడా చెప్పారని పేర్కొన్నారు. నీటి మీటర్ల ఏర్పాటును నిరూపిస్తానని, తన సవాల్‌ను ఎంఎల్‌ఎ స్వీకరించాలని ఘాటుగా సమాధానమిచ్చారు. కౌన్సిల్ ముగిసిన అనంతరం కూడా మీడియా సమావేశంలో సత్యబాబు ఇదే అంశాన్ని ప్రస్తావిస్తూ నీటి మీటర్ల వ్యవస్థను అమలు చేస్తున్నారని, ప్రజల నుంచి వ్యతిరేకత రావడంతో తాత్కాలికంగా నిలుపుదల చేశారే తప్ప పూర్తిగా ఉపసంహరించుకోలేదని అన్నారు. ఇదే అంశాన్ని తాను నిరూపిస్తే ఎంఎల్‌ఎ విష్ణు, మేయర్ రాయన భాగ్యలక్ష్మీ రాజీనామా చేస్తారా అని ప్రశ్నించారు.

## 'చలో ఢిల్లీ'ని జయప్రదం చేయండి

**ప్రజాశక్తి-మైలవరం:** కార్మిక, కర్షక హక్కులకై ఏప్రిల్ 5న జరిగే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కోట కల్యాణ్ కోరారు. చలో ఢిల్లీని జయప్రదం చేయాలని కోరుతూ గురువారం స్థానిక సీఎంఆర్ కన్వెన్షన్ హాల్లో సిఐటియు, రైతు సంఘం, కౌలు రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఐక్య సదస్సు సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్.సుధాకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల అన్ని రంగాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వజ్రాల వెంకటరెడ్డి, పి.నాగేశ్వరావు, పత్తిపాటి జ్యోతి, ఆర్‌వి పుష్పకుమారి, వేముల శ్రీనివాస్ పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-వత్సవాయి:** ఏప్రిల్ 5న తలపెట్టిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ ప్రజా సంఘాల సదస్సు కౌలు రైతుల సంఘం మండల కార్యదర్శి చిరుమామిళ్ల హనుమంతరావు అధ్యక్షతన స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌలురైతు సంఘం జిల్లా కార్యదర్శి చనుమోలు సైదులు మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంపదనంతా కార్పొరేట్లకు దోచిపెడుతుందని విమర్శించారు. కార్మిక చట్టాలకు తూట్లు పొడుస్తూ నాలుగు లేబర్ కోడ్‌లను తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి కమల మాట్లాడుతూ విభజన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వం అవలంభిస్తోన్న కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ

మైలవరంలో జరిగిన సదస్సులో మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్

నిర్వహించనున్న చలో ఢిల్లీ కార్యక్రమంలో ప్రతిఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు తమ్మినేని రాంబాబు, సిఐటియు మండల కార్యదర్శి బి.రాము, రవి, గంగుల వెంకయ్య, కూరపాటి వెంకటి, పెంటి వెంకయ్య, భూతపల్లి బిక్షం, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు నాగేశ్వరి, రైతు సంఘం మండల కార్యదర్శి తమ్మినేని రమేష్, యేసుపోగు వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-వీరులపాడు:** జుజ్జూరు గ్రామంలో సిఐటియు ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం మండల కార్యదర్శి చాట్ల రవి, ఆశా వర్కర్ నాయకురాలు కృష్ణవేణి, సిఐటియు మండల కార్యదర్శి లాల్‌మహ్మద్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## చింతలమడ దళితులకు సత్వరమే పరిహారం ఇవ్వాలి

**సిఎంకు ఎంఎల్‌సి కెఎస్.లక్ష్మణరావు లేఖ**

**ప్రజాశక్తి-చల్లపల్లి :** చల్లపల్లి మండలం చింతలమడ దళితులకు తక్షణమే ఆర్థిక సహాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కృష్ణా, గుంటూరు జిల్లాల ఉపాధ్యాయుల శాసనమండలి సభ్యులు కె ఎస్ లక్ష్మణరావు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి లేఖ రాసినట్లు సిపిఎం చల్లపల్లి మండల సిపిఎం కార్యదర్శి యద్దనపూడి మధు తెలిపారు. చల్లపల్లి మండలం లక్ష్మీపురం పంచాయతీ శివారు చింతల మడ దళితులు గత సంవత్సరం మే 26వ తేదీన మోపిదేవి మండలం పెదప్రోలు వివాహానికి వెళ్తూ ఉండగా ప్రయాణిస్తున్న వాహనం ప్రమాదానికి గురై అక్కడికక్కడే ఐదుగురు మరణించారని తెలిపారు. మరో 17 మందికి తీవ్ర గాయాలయ్యాయని వివరించారు. బాధితులంతా వైఎస్సార్ బీమాకు అర్హులని తెలిపారు. బాధితులకు క్లైమ్ మంజూరైనట్లుగా అధికారులు చెబుతున్నారనీ, ఆన్‌లైన్‌లో పరిశీలిస్తే అండర్ ప్రాసెస్‌లో ఉన్నట్లుగా తెలుస్తోందని వివరించారు. కానీ నేటి వరకూ బాధితులకు ఏ విధమైన సహాయం అందలేదని తెలిపారు. కృష్ణాజిల్లా కలెక్టర్ సిఎం సహాయ నిధిని కోరుతూ లెటర్ నంబర్ ఎ8/1192/2023 ముఖ్యమంత్రి కార్యాలయానికి లేఖ రాసినట్లు తెలిపారు. బాధితులకు తగిన సహాయం అందించాల్సిందిగా కోరుతూ లక్ష్మణరావు లేఖ రాసినట్లు యద్ధనపూడి మదు తెలిపారు.

## ప్రజలతో పోలీసులకు సత్సంబంధాలుండాలి : కైలే

**ప్రజాశక్తి - మొవ్వ**

పోలీసులు ప్రజలతో మమేకమై స్నేహితులుగా మెలుగుతూ సత్సంబంధాలు పెంచుకోవాలని పామర్రు శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ సూచించారు. మొవ్వ మండలంలోని కూచిపూడి పోలీస్ స్టేషన్ నూతన భవన నిర్మాణానికి గురువారం జిల్లా ఎస్పీ పి.జాషువాతో కలిసి భూమి పూజ, శంకుస్థాపన, శిలాఫలకావిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కైలే అనిల్‌కుమార్ మాట్లాడుతూ పామర్రు నియోజకవర్గంలోని కూచిపూడి, పమిడిముక్కల, తోట్లవల్లూరులలో పోలీస్ స్టేషన్ల నూతన భవనాలు నిర్మించే కార్యక్రమంలో భాగంగా తొలిగా కూచిపూడి పోలీస్ స్టేషను భవన నిర్మాణం ప్రారంభించామన్నారు. ఈ భవన నిర్మాణానికి శాసనసభ్యులు నుంచి నిధులు అందించే భాగంగా తొలిసారిగా పోలీస్ స్టేషన్‌కి వెళ్లే రహదారి కోసం రూ.5 లక్షలు అందజేశామన్నారు. పామర్రు సీఐ ఎం వెంకటనారాయణ స్వాగతం పలికిన ఈ సభలో అడిషనల్ ఎస్పీ ఎన్ వెంకట రామాంజనేయులు, గుడివాడ డి.ఎస్.పి ఎన్ సత్యానందం, కూచిపూడి ఎస్సై డి సందీప్, సిబ్బంది ఎంపీపీ కొండేటి ఇందిర, జడ్పిటిసి రాజులపాటి పార్వతి, ఎంపీటీసీ వెలగం రమణ, సర్పంచ్ భర్త, వైసీపీ నాయకులు కొండవీటి అమరబాలేశ్వరరావు, తహశీల్దార్ సిహెచ్ వీరాంజనేయ ప్రసాద్, ఎంపిడిఒ జి.సుధా ప్రవీణ్, పలువురు ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆర్‌సిపి రెడ్డి

## ధాన్యం కోనుగోలు కేంద్రాలను తెరవాలని ధర్నా

**గుడివాడ :** మూసివేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే తెరవాలని ప్రజాసంఘాల నాయకులు ఆర్.సి.పి రెడ్డి రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ఆర్‌డివో కార్యాలయం వద్ద మూసివేసిన ధాన్యం కోనుగులు కేంద్రాలను తెరవాలనీ, ధాన్యం బకాయిలు వెంటనే చెల్లించాలనీ, రైతు నుండి ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎపి రైతుసంఘం, కౌలు రైతుసంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా కార్యదర్శి రజిని, అఫీజా తదితరులు పాల్గొన్నారు.

పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్, ఎస్‌పి పి.జాషువా

### గ్రామపంచాయతీ కార్యాలయం, పురుషోత్తపట్నం

**టెండరు ప్రకటన**

**ఆర్.ఓ.సి. నెం. 11/2023** **తేది : 9-3-2023**

కృష్ణాజిల్లా, గన్నవరం మండలం, పురుషోత్తపట్నం గ్రామపంచాయతీ నందు ది.1-4-2023 నుండి 31-03-2024 వరకు కాంట్రాక్టు లేబరు పద్ధతిపై రోజువారీ వేతనంపై ఈ దిగువ తెలిపిన పనులు చేయుటకు గాను వ్యక్తిగత సీల్డు టెండర్లను ది. 18-3-2023 శని వారం ఉదయం 10.30 గం.ల నుండి మధ్యాహ్నం 12.30 గం.ల వరకు పంచాయతీ కార్యాలయం నందు పంచాయతీ కార్యదర్శి వారిచేగాని లేక వారి అనుమతి పొందిన వారిచేగాని సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదేరోజు మధ్యాహ్నం గం.1-00 గం.లకు టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. ఇతర వివరములను ఈ కార్యాలయ పనివేళల యందు తెలుసుకొనవచ్చును.

| వ.నెం. | పనివివరముల | కావల్సిన వ్యక్తులు | పనికాలము | ధరావత్తు |
|---|---|---|---|---|
| 1. | ట్యాంకు వాచరు | 1 | 1-04-2023 నుండి 31-03-2024 | 500/- |
| 2. | మోటార్ ఆపరేటర్ | 1 | 1-04-2023 నుండి 31-03-2024 | 500/- |
| 3. | పారిశుధ్య నిర్వహణ | 1 | 1-04-2023 నుండి 31-03-2024 | 500/- |

**గమనిక :** 1) ప్రస్తుతం పనిచేయు వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) గ్రామపంచాయతీ నిధుల సౌలభ్యమును బట్టి చెల్లింపులు జరుపబడును.

**సం॥ మాదల రోహిణి**
సర్పంచ్
పురుషోత్తపట్నం గ్రామపంచాయతీ

సం॥ పి.మురళీకృష్ణ
పంచాయతీ కార్యదర్శి
పురుషోత్తపట్నం గ్రామపంచాయతీ

### గ్రామపంచాయతీ కార్యాలయం, సావరగూడెం

**టెండరు ప్రకటన**

**ఆర్.ఓ.సి. నెం. 05/2023** **తేది : 9-3-2023**

కృష్ణాజిల్లా, గన్నవరం మండలం, సావరగూడెం గ్రామపంచాయతీ నందు ది.1-4-2023 నుండి 31-03-2024 వరకు కాంట్రాక్టు లేబరు పద్ధతిపై రోజువారీ వేతనంపై ఈ దిగువ తెలిపిన పనులు చేయుటకు గాను వ్యక్తిగత సీల్డు టెండర్లను ది. 17-3-2023 శుక్రవారం ఉదయం 10.30 గం.ల నుండి మధ్యాహ్నం 12.30 గం.ల వరకు పంచాయతీ కార్యాలయం నందు పంచాయతీ కార్యదర్శి వారిచేగాని లేక వారి అనుమతి పొందిన వారిచేగాని సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదేరోజు మధ్యాహ్నం గం.1-00 గం.లకు టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. ఇతర వివరములను ఈ కార్యాలయ పనివేళల యందు తెలుసుకొనవచ్చును.

| వ.నెం. | పనివివరముల | కావల్సిన వ్యక్తులు | పనికాలము | ధరావత్తు |
|---|---|---|---|---|
| 1. | ట్యాంకు వాచరు | 1 | 1-04-2023 నుండి 31-03-2024 | 500/- |
| 2. | పారిశుధ్య నిర్వహణ | 2 | 1-04-2023 నుండి 31-03-2024 | 500/- |

**గమనిక :** 1) ప్రస్తుతం పనిచేయు వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) గ్రామపంచాయతీ నిధుల సౌలభ్యమును బట్టి చెల్లింపులు జరుపబడును.

**సం॥ అట్ల నాగేశ్వరరావు**
సర్పంచ్
సావరగూడెం గ్రామపంచాయతీ

సం॥ పి.మురళీకృష్ణ
పంచాయతీ కార్యదర్శి
సావరగూడెం గ్రామపంచాయతీ

### గ్రామపంచాయతీ కార్యాలయం, జక్కుల నెక్కలం

**టెండరు ప్రకటన**

**ఆర్.ఓ.సి. నెం. 04/2023** **తేది : 9-3-2023**

కృష్ణాజిల్లా, గన్నవరం మండలం, జక్కులనెక్కలం గ్రామపంచాయతీ నందు ది.1-4-2023 నుండి 31-03-2024 వరకు కాంట్రాక్టు లేబరు పద్ధతిపై రోజువారీ వేతనంపై ఈ దిగువ తెలిపిన పనులు చేయుటకు గాను వ్యక్తిగత సీల్డు టెండర్లను ది. 17-3-2023 శుక్రవారం మధ్యాహ్నం 2.30 గం.ల నుండి మధ్యాహ్నం 3.30 గం.ల వరకు పంచాయతీ కార్యాలయం నందు పంచాయతీ కార్యదర్శి వారిచేగాని లేక వారి అనుమతి పొందిన వారిచేగాని సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదేరోజు మధ్యాహ్నం గం.4-00 గం.లకు టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. ఇతర వివరములను ఈ కార్యాలయ పనివేళల యందు తెలుసుకొనవచ్చును.

| వ.నెం. | పనివివరముల | కావల్సిన వ్యక్తులు | పనికాలము | ధరావత్తు |
|---|---|---|---|---|
| 1. | ట్యాంకు వాచరు కమ్ ఎలక్ట్రీషియన్ | 1 | 1-04-2023 నుండి 31-03-2024 | 500/- |
| 2. | పారిశుధ్య నిర్వహణ | 1 | 1-04-2023 నుండి 31-03-2024 | 500/- |

**గమనిక :** 1) ప్రస్తుతం పనిచేయు వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) గ్రామపంచాయతీ నిధుల సౌలభ్యమును బట్టి చెల్లింపులు జరుపబడును.

**సం॥ మాకుల చిరంజీవి**
సర్పంచ్
జక్కుల నెక్కలం గ్రామపంచాయతీ

సం॥ పి.మురళీకృష్ణ
పంచాయతీ కార్యదర్శి
జక్కుల నెక్కలం గ్రామపంచాయతీ

## గురుకుల పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

**ప్రజాశక్తి-గన్నవరం**

గన్నవరం మండలం వీరపనేనిగూడెంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల కళాశాలలో 2023-24 విద్యా సంవత్సరానికిగాను ఇంగ్లీష్ మాధ్యమంలో 5వతరగతి, ఇంటర్మీడిట్ మొదటి సంవత్స రానికి గానూ అర్హులైన అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎం.సౌజన్య తెలిపారు. https://apgpcet.apcfss.inలో ఈనెల 24లోగా ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. లేనిపక్షంలో స్వయంగా కళాశాల కార్యాలయంలో కూడా అందజేయొచ్చనని తెలిపారు.

## శ్యామ్ కిషోర్ ఆర్థిక సాయం

**ప్రజాశక్తి-అవనిగడ్డ**

ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన రిక్షా కార్మికుడు మద్దాల మరియదాసు కుటుంబానికి శ్రీరామ వెల్ఫేర్ సొసైటీ నిర్వాహకులు తోట శ్యామ్ కిషోర్ నాయుడు రూ.5000 ఆర్థిక సహాయం అందజేశారు. గురువారం ఎనిమిదో వార్డులోని మరియదాసు కుటుంబ సభ్యులను పరామర్శించారు. మద్దాల శాంతారావుకు నగదును అందజేశారు. ఈసందర్భంగా శ్యామ్ కిషోర్ మాట్లాడుతూ రిక్షా కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వం చేయూతను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మద్దాల వెంకటేశ్వరరావు, మద్దాల చిరంజీవి, మద్దాల అంజలి, డిక్కొల్లు భాస్కరరావు, మద్దాల ప్రసాద్, మద్దాల నాగమల్లేశ్వరరావు, సాయి లీలా, ఫణీంద్ర, మద్దాల బాలశౌరి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవ వేడుకలు

**ప్రజాశక్తి-అవనిగడ్డ**

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా దినోత్సవ వేడుకలు గురువారం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఉమారాణి, మహిళా సాధికారత విభాగ అధిపతి డి.రత్నకుమారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. అనంతరం మహిళా అధ్యాపకులందరికీ వివిధ రకాల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. అనంతరం సత్కరించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కెవి శాంత్ కుమారి, మహిళా అధ్యాపకులు పాల్గొన్నారు.

### గ్రామపంచాయతీ కార్యాలయం, హనుమంతపురం

**పమిడిముక్కల మండలం, కృష్ణాజిల్లా**

**టెండరు ప్రకటన**

**ఆర్.ఓ.సి. నెం.నిల్/2023** **తేది : 09-03-2023**

కృష్ణాజిల్లా, పమిడిముక్కల మండలం, హనుమంతపురం గ్రామపంచాయతీ నందు 2023-24 సం॥నకు అనగా ది.1-4-2023 నుండి 31-03-2024 వరకు కాంట్రాక్టు లేబరు పద్ధతిన, రోజువారీ వేతనంపై ఈ దిగువ తెలిపిన విధులు నిర్వర్తించుటకుగాను ది. 15-3-2023బుధవారం మధ్యాహ్నం 2 గం.లకు పంచాయతీ కార్యదర్శి వారిచేగాని లేక వారి అనుమతి పొందిన వారిచేగాని సీల్డు టెండర్లు స్వీకరించబడును. సదరు టెండర్లను 03-00 గం.లకు టెండరుదారుల సమక్షంలో తెరువబడును. మిగిలిన షరతులు కార్యాలయం పనిచేయు వేళలందు అడిగి తెలుసుకొనవచ్చును.

| వ.నెం. | పనివివరము | పనికాలము | ధరావత్తు |
|---|---|---|---|
| 1. | మంచినీటి సరఫరా నిర్వహణకు ఇద్దరు (2) | ది.1-4-2023 నుండి ది.31-3-2024 వరకు | రూ.1000/- లేదా హామీపత్రం |
| 2. | వీధి లైట్లు నిర్వహణకు ఒకరు (1) | " | " |
| 3. | స్వీపర్ (1) | " | " |

**గమనిక :-** గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు జరుపబడును.

సం/- ఎం.విజయదుర్గ,
పంచాయతీ కార్యదర్శి,
హనుమంతపురం గ్రామపంచాయతీ.

### గ్రామపంచాయతీ కార్యాలయం, ఐనంపూడి

**పమిడిముక్కల మండలం, కృష్ణాజిల్లా**

**టెండరు ప్రకటన**

**ఆర్.ఓ.సి. నెం.నిల్/2023** **తేది : 09-03-2023**

కృష్ణాజిల్లా, పమిడిముక్కల మండలం, ఐనంపూడి గ్రామపంచాయతీ నందు 2023-24 సం॥నకు అనగా ది.1-4-2023 నుండి 31-03-2024 వరకు కాంట్రాక్టు లేబరు పద్ధతిన, రోజువారీ వేతనంపై ఈ దిగువ తెలిపిన విధులు నిర్వర్తించుటకుగాను ది. 15-3-2023 బుధవారం ఉదయం 11 గం.లకు పంచాయతీ కార్యదర్శి వారిచేగాని లేక వారి అనుమతి పొందిన వారిచేగాని సీల్డు టెండర్లు స్వీకరించబడును. సదరు టెండర్లను 12.00 గం.లకు టెండరుదారుల సమక్షంలో తెరువబడును. మిగిలిన షరతులు కార్యాలయం పనిచేయు వేళలందు అడిగి తెలుసుకొనవచ్చును.

| వ.నెం. | పనివివరము | పనికాలము | ధరావత్తు |
|---|---|---|---|
| 1. | మంచినీటి సరఫరా నిర్వహణకు ఒకరు(1) | ది.1-4-2023 నుండి ది.31-3-2024 వరకు | రూ.1000/- లేదా హామీపత్రం |
| 2. | వీధి లైట్లు నిర్వహణకు ఒకరు (1) | " | " |
| 3. | స్వీపర్ (1) | " | " |

**గమనిక :-** గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు జరుపబడును.

సం/- ఎం.విజయదుర్గ,
పంచాయతీ కార్యదర్శి,
ఐనంపూడి గ్రామపంచాయతీ.

### గ్రామపంచాయతీ కార్యాలయం, శ్రీరంగపురం

**పమిడిముక్కల మండలం, కృష్ణాజిల్లా**

**టెండరు ప్రకటన**

**ఆర్.ఓ.సి. నెం.నిల్/2023** **తేది : 09-03-2023**

కృష్ణాజిల్లా, పమిడిముక్కల మండలం, శ్రీరంగపురం గ్రామపంచాయతీ నందు 2023-24 సం॥నకు అనగా ది.1-4-2023 నుండి 31-03-2024 వరకు కాంట్రాక్టు లేబరు పద్ధతిన, రోజువారీ వేతనంపై ఈ దిగువ తెలిపిన విధులు నిర్వర్తించుటకుగాను ది. 16-3-2023 గురువారం మధ్యాహ్నం 2 గం.లకు పంచాయతీ కార్యదర్శి వారిచేగాని లేక వారి అనుమతి పొందిన వారిచేగాని సీల్డు టెండర్లు స్వీకరించబడును. సదరు టెండర్లను 03.00 గం.లకు టెండరుదారుల సమక్షంలో తెరువబడును. మిగిలిన షరతులు కార్యాలయం పనిచేయు వేళలందు అడిగి తెలుసుకొనవచ్చును.

| వ.నెం. | పనివివరము | పనికాలము | ధరావత్తు |
|---|---|---|---|
| 1. | మంచినీటి సరఫరా నిర్వహణకు ఒకరు(1) | ది.1-4-2023 నుండి ది.31-3-2024 వరకు | రూ.1000/- లేదా హామీపత్రం |
| 2. | వీధి లైట్లు నిర్వహణకు ఒకరు (1) | " | " |

**గమనిక :-** గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు జరుపబడును.

సం/- ఎం.విజయదుర్గ,
పంచాయతీ కార్యదర్శి,
శ్రీరంగపురం గ్రామపంచాయతీ.

మాట్లాడుతున్న కమల

## మహిళలపై దాడులను అరికట్టాలి : కమల

**ప్రజాశక్తి-వత్సవాయి:** నేడు సమాజంలో మహిళలపై దాడులు పెరిగిపోతున్నాయని, వాటిని అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎ.కమల అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక వాసవి కల్యాణ మండపంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బి.రాము అధ్యక్షతన గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అక్షరాస్యతతోనే మహిళాభివృద్ధి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో కౌలురైతు సంఘం జిల్లా కార్యదర్శి చనుమోలు సైదులు, ప్రజా సంఘాల నాయకులు చిరుమామిళ్ల హనుమంతరావు, తమ్మినేని రమేష్, తమ్మినేని రాంబాబు, సిఐటియు నాయకులు తాళ్లూరి మధు కుమారి, నాగేశ్వరి, జానకి, కిరణ్ కుమారి, మేరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ బీమా అందజేత

**ప్రజాశక్తి-జగ్గయ్యపేట:** పెనుగంచిప్రోలు మండలం అనిగండ్లపాడు గ్రామానికి చెందిన కుమ్మరి వెంకటేష్ మృతిచెందడంతో వైయస్సార్ బీమా కింద మంజూరైన రూ.5 లక్షలను గురువారం పట్టణ మున్సిపల్ కార్యాలయంలో జగ్గయ్యపేట నియోజకవర్గ వైసిపి యువజన నాయకులు సామినేని వెంకట కృష్ణప్రసాద్‌బాబు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, గ్రామ సర్పంచ్ జ్యోతి బ్రహ్మం, సొసైటీ అధ్యక్షులు పిడికిటి కోటేశ్వరరావు, ఎంపీటీసీ దోసపాటి దానయ్య, పట్టణ కౌన్సిలర్లు తన్నీరు నాగేంద్ర, కాశీ కిషోర్ పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని ప్రభుత్వ హాస్పటల్‌లో ప్రతినెలా 9న జరిగే ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ సందర్భంగా గురువారం గర్భిణులకు, బాలింతలకు వాణిజ్య విభాగం అధ్యక్షులు చారుగుండ్ల కొండ ఆధ్వర్యంలో అమృతాహారాన్ని వెంకటకృష్ణప్రసాద్‌బాబు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, తన్నీరు నాగేంద్ర, వాసవి కపుల్స్ మాజీ అధ్యక్షులు గోనుగుంట్ల ధనుంజయ పాల్గొన్నారు.

## గుర్తుతెలియని మృతదేహం స్వాధీనం

**ప్రజాశక్తి-జగ్గయ్యపేట:** మండలంలోని ముక్త్యాల గ్రామంలోని కెమికల్ కంపెనీ సమీపంలో గుర్తుతెలియని మృతదేహాన్ని బుధవారం రాత్రి గుర్తించారు. చాలా రోజులు గడవడం వల్ల మృతదేహం గుర్తుపట్టలేని విధంగా ఉంది. కెమికల్ కంపెనీ వద్ద పని చేస్తున్న బెంగాల్‌కి చెందిన వ్యక్తి గత నెల 19వ తేదీ నుంచి కనిపించడంలేదు. ఆ దిశగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ దుర్గాప్రసాద్ తెలిపారు.

## సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

**ప్రజాశక్తి-కంచికచర్ల:** పెండ్యాల గ్రామంలోని బీసీ కాలనీలో మండల పరిషత్ నిధులు రూ.8.55 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులకు నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహన్‌రావు గురువారం శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత క్రమంలో నిధులు ఖర్చు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఇంజనీరింగ్ సిబ్బందిని ఆదేశించారు. అనంతరం గ్రామంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మలక్ బషీర్, ఎంపీటీసీ బడే హజరత్, నాయకులు వేల్పుల రమేష్, నస్రత్ పాషా, బడేమియా తదితరులు పాల్గొన్నారు.

# కిడ్నీ సమస్యలపై నిర్లక్ష్యం తగదు

- ప్రముఖ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ అన్వేష్
- కిడ్నీ డే సందర్భంగా 'స్వర'లో ప్రత్యేక కార్యక్రమాలు

**ప్రజాశక్తి-విజయవాడఅర్బన్:** నిశబ్దంగా ప్రాణాలను హరించే కిడ్నీ సమస్యల పట్ల నిర్లక్ష్యం వహించడం ఏమాత్రం తగదని ప్రముఖ నెఫ్రాలజిస్ట్, కిడ్నీ ట్రాన్స్‌ప్లన్‌టేషన్ నిపుణులు డాక్టర్ అన్వేష్ అన్నారు. గురువారం వరల్డ్ కిడ్నీ డే సందర్భంగా సత్యనారాయణపురంలోని స్వర మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టారు. కిడ్నీ వ్యాధులకు చికిత్స గురించి జరిగిన అవగాహనా సదస్సులో అన్వేష్ మాట్లాడుతూ ఎర్ర రక్తకణాల తయారీకి సహకరించడం, రక్తాన్ని శుద్ధి చేసి శరీర సమతుల్యతను కాపాడటం, రక్త పీడనాన్ని అదుపు చేయడం వంటి కీలక బాధ్యతలను నిర్వహించే మూత్రపిండాలను జాగ్రత్తగా సంరక్షించుకోవాలని సూచించారు. మధుమేహం, దీర్ఘకాలికంగా అధిక రక్తపోటు, స్థూలకాయం, గుండెజబ్బులతో బాధపడేవారితో పాటు వంశపారంపర్యంగానూ కిడ్నీ సమస్యలు తలెత్తవచ్చని చెప్పారు. పాదాల వాపు, అలసట, ఆకలి మందగించడం, మూత్రం నురుగుగా రావడం వంటివి కిడ్నీ వ్యాధి లక్షణాలన్నారు. మూత్ర, రక్త పరీక్షల ద్వారా కిడ్నీ వ్యాధులను నిర్ధారించవచ్చని తెలిపారు. వ్యాయామం, మధుమేహం, రక్తపోటు నియంత్రణలో ఉంచుకోవడం, ధూమపానం మానివేయడం వంటి జాగ్రత్తలు పాటించాలన్నారు. కిడ్నీలు పాడైనప్పటికీ క్రమానుసారంగా డయాలసిస్ చేయించుకోవడం, కిడ్నీ మార్పిడి చేయించుకోవడం ద్వారా ఆరోగ్యకరంగా జీవించవచ్చని అన్నారు. స్వర హాస్పిటల్ సీఈవో డాక్టర్ వెంకట్ మాట్లాడుతూ కిడ్నీ

వ్యాధులకు సంబంధించిన అత్యాధునిక చికిత్సలు తమ హాస్పిటల్లో అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఆధునిక సాంకేతికతతో కూడిన డయాలసిస్ యూనిట్లు, అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దబడిన కిడ్నీ ట్రాన్స్‌ప్లన్‌టేషన్ విభాగం ద్వారా రోగులకు మెరుగైన సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. మహిళా దినోత్సవం, కిడ్నీ డేలను పురస్కరించుకుని పలువురిని హాస్పిటల్ నిర్వాహకులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్వర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ యూరాలజిస్ట్ డాక్టర్ రవిచందర్, సిబ్బంది పాల్గొన్నారు.

# కిడ్నీ సమస్యలపై ప్రజలకు అవగాహన : కలెక్టర్

**ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ:** కిడ్నీ సమస్యలను ప్రాథమిక దశలో గుర్తించి తగిన చికిత్స పొందే విధంగా ప్రజల్లో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు అన్నారు. అంతర్జాతీయ కిడ్నీ దినోత్సవ సందర్భంగా నగరంలోని సిద్ధార్థ వైద్య కళాశాలలో గురువారం నిర్వహించిన అవగాహనా సదస్సులో కలెక్టర్ మాట్లాడుతూ రక్తపోటును నివారించడంలో కిడ్నీలు ముఖ్యపాత్ర వహిస్తాయన్నారు. సహజంగా అధిక రక్తపోటు, మధుమోహం వంటి దీర్ఘకాల వ్యాధులు ఊబకాయం, మద్యపానం, ధూమపానం, మత్తుపదార్థాల సేవించడం కారణంగా మూత్రపిండాలు దెబ్బతినే అవకాశం ఉంటుందన్నారు. కిడ్నీలు దెబ్బతిన్నాయనే దానికి తరచు కాళ్ల వాపులు వచ్చి తగ్గడం, కండరాల నొప్పులు, శరీరంలో నీరు చేరడం, ఆకలి మందగించడం వంటివి ప్రాథమిక లక్షణాలు గుర్తించి ఉంటాయన్నారు. వైద్య విద్య రాష్ట్ర సంచాలకులు డాక్టర్ వి.వినోద్‌కుమార్ మాట్లాడుతూ ద్రవాల సమతుల్యానికి విష పదార్థాలను తొలగించేందుకు, రక్తాన్ని వడకొట్టి మూత్రం ద్వారా శరీరంలోని వ్యర్థాలను తొలగించేందుకు, అధిక రక్తపోటు నివారణకు మానవ శరీరంలోని కిడ్నీలు ఎంతో దోహదపడతాయన్నారు. కిడ్నీలు దెబ్బతింటే మానవ ఆరోగ్య మనుగడకే ప్రమాదమన్నారు. కిడ్నీల ఆరోగ్య సంరక్షణపై ప్రజలలో అవగాహన కల్పించేందుకు పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్ధార్థ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా. కె.సుధాకర్, హెచ్‌వోడి పి వెంకటకృష్ణ, ఆర్ఎంవో డాక్టర్ శోభారాణి, నెఫ్రాలజీ విభాగానికి చెందిన డాక్టర్ సిహెచ్ నాగేశ్వరరావు, డాక్టర్ విజేష్‌వర్మ పాల్గొన్నారు.

## ధర్మవరప్పాడు తండాలో వైద్యపరీక్షలు

**ప్రజాశక్తి-జగ్గయ్యపేట:** మండలంలోని ధర్మవరప్పాడు తండా గ్రామంలో బూచవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్రవంతి ఫ్యామిలీ ఫిజీషియన్ ప్రోగ్రామ్‌లో భాగంగా గురువారం గ్రామాన్ని సందర్శించారు. రక్తపోటు, డయాబెటిస్, కేన్సర్, థైరాయిడ్, పౌష్టికాహారం గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్స్ యలమందయ్య, బొమ్మి వెంకటరావు, అలివేలమ్మ, హెల్త్ అసిస్టెంట్ రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## కాలుష్య నివారణకు చర్యలు

**ప్రజాశక్తి-జగ్గయ్యపేట:** పట్టణంలోని ఆటోనగర్ పరిసర ప్రాంతాల్లో ఉన్న శస్త్ర లైఫ్ సైన్సెస్, ఇంటిగ్రీన్ లైఫ్ సైన్సెస్ ఫ్యాక్టరీలను గురువారం మున్సిపల్ చైర్‌పర్సన్ రంగాపురం రాఘవేంద్ర పరిశీలించారు. కాలుష్యాన్ని నియంత్రించడానికి వారు తీసుకుంటున్న చర్యలను ఫ్యాక్టరీ యాజమాన్యాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్‌రావు, కౌన్సిలర్ వట్టెం మనోహర్, మున్సిపల్ కమిషనర్ వివి శివ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని కాకాని నగర్‌లో రోడ్డు నిర్మాణ పనులను రాఘవేంద్ర పరిశీలించారు.

## శ్రీ వాహినీ విద్యార్థుల ప్రతిభ

**ప్రజాశక్తి-తిరువూరు:** ఇటీవల వివిధ కళాశాలలో జరిగిన జాతీయస్థాయి సాంకేతికోత్సవంలో తిరువూరు శ్రీవాహినీ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. ధనేకుల ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన సాంకేతికోత్సవంలో పేపర్ ప్రెసెంటేషన్ విభాగంలో డి.మాలిక్‌బాషా, అక్షయ్‌కుమార్ ప్రథమస్థానం, సాయివెంకట, ఎం.ప్రతాప్ ద్వితీయ స్థానం సాధించారు. వికెఆర్ అండ్ విఎంబి కళాశాల గుడివాడలో జరిగిన ప్రాజెక్ట్ ఎగ్జిబిషన్‌లో సాయి వెంకట్, హైదర్ హుస్సైన్ ద్వితీయ స్థానం, బి.పవన్ కళ్యాణ్ తృతీయ స్థానం సాధించారు. ఈసందర్భంగా గెలుపొందిన విద్యార్థులను కళాశాల కార్యదర్శి వి.సుబ్రహ్మణ్యం, ప్రిన్సిపల్ ఆర్.నాగేంద్రబాబు, ఈసిఈ విభాగాధిపతి ప్రొఫెసర్ ఎం.హరికృష్ణ అభినందించారు.

## ఇన్నోవేటివ్ సొసైటీతో ఒప్పో ఒప్పందం

**ప్రజాశక్తి-విజయవాడఅర్బన్:** ఇన్నోవేషన్ సొసైటీతో ఒప్పో సంస్థ ఒప్పందం కుదుర్చుకుందని ఒప్పో ఆర్‌అండ్‌డి ఉపాధ్యక్షులు తస్లీమ్ ఆరిఫ్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రముఖ స్మార్ట్ ఫోన్ బ్రాండ్ ఒప్పో ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ఎకోసిస్టమ్ వృద్ధిని ప్రోత్సహించేందుకు ఈ ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపారు. ఇటీవల విశాఖలో జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో రెండు సంస్థల మధ్య ఒప్పంద పత్రాలపై సంతకాలు చేసుకున్నట్లు తెలిపారు. కొత్త కొత్త ఉత్పత్తులను ఆవిష్కరించడంతో పాటు మరింత మందికి అవకాశాలను ప్రోత్సహించే దశలో తోడ్పడనున్నట్లు తెలిపారు.

## సెవన్‌అప్ సరికొత్త ప్రచారం

**ప్రజాశక్తి-విజయవాడఅర్బన్:** రానున్న వేసవిలో చల్లని పానీయాన్ని నగర వాసులకు అందించేందుకు సరికొత్తగా సెవెన్‌అప్ శీతల పానీయం తీసుకురావడంతో పాటు ప్రజలకు తెలియచేసేందుకు విస్తృత ప్రచారాన్ని నిర్వహిస్తున్నట్లు సంస్థ మార్కెటింగ్ డైరెక్టర్ నవాబ్ పురి ఒక ప్రకటనలో తెలిపారు. వేసవిలో ప్రతిఒక్కరికీ ఎనర్జీని అందించేందుకు సెవెన్‌అప్ పానీయం ఉపయోగపడుతుందని తెలిపారు. నూతనంగా సింగిల్, మల్టీ సర్వ్ ప్యాక్‌లతో అందుబాటులోకి తీసకువచ్చినట్లు తెలిపారు. అన్ని రిటైల్ ఔట్‌లెట్లతో పాటు, రెస్టారెంట్లు, బిజినెస్ పాయింట్ల వద్ద కూడా అందుబాటులో ఉంటుందని తెలిపారు.

# శిథిలావస్థకు చేరిన ఇళ్లల్లో ఉండేదెలా?

## వాంబేకాలనీలో ప్రభుత్వ గృహాలను పరిశీలించిన సిపిఎం బృందం

**ప్రజాశక్తి-అజిత్‌సింగ్‌నగర్:** కూలడానికి సిద్ధంగ ఉన్న ఇళ్లల్లో ప్రజలు ఎలా జీవిస్తారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు ప్రశ్నించారు. గురువారం వాంబే కాలనీ, న్యూరాజరాజేశ్వరిపేట ప్రాంతంలోని ప్రభుత్వ గృహాలను సిపిఎం బృందం సందర్శించింది. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ వాంబేకాలనీలో ఇళ్లు నాసిరకంగా ఉండటంతో స్లాబులు పెచ్చులూడి ఇనుప చువ్వలు బయటపడుతున్నాయన్నారు. స్లాబులు కూలిపోయి పలు సందర్భాల్లో పేదలు గాయపడ్డారని తెలిపారు. ఎప్పుడు ఇళ్లు కూలిపోతాయోననే భయాందోళనతో పేదలు బిక్కుబిక్కుమంటూ జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తలుపులు, కిటికీలు దెబ్బతిన్నాయన్నారు. ఇళ్ల మరమ్మతులకు, పునర్నిర్మాణానికి ఆర్థిక సహాయం చేస్తామన్న ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఇళ్ల నిర్మాణాలకు బ్యాంకులు ఇచ్చిన రుణాలు వడ్డీతో సహా కట్టాలని నోటీసులు ఇస్తున్నారని తెలిపారు. ఇంతవరకు ప్రభుత్వం ఇళ్లకు రిజిస్ట్రేషన్ చేయలేదన్నారు. తక్షణమే దెబ్బతిన్న ఇళ్ల పునర్నిర్మాణానికి ఆర్థిక సహాయం చేయాలని లేకపోతే ప్రభుత్వమే ఇళ్లను పునర్నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బి.రమణరావు, కె.దుర్గారావు, సిహెచ్.శ్రీనివాస్, ఎస్‌కె పీర్ సాహెబ్, టి.శ్రీనివాస్, డి.రమణ, ఓంకార్,రత్నకుమారి, అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

ఇంటిని పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

# వివక్షలేని వ్యవస్థ కోసం కృషిచేద్దాం

## మహిళా దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ పి.రంజిత్‌బాషా

ప్రజాశక్తి-కలెక్టరేట్(కృష్ణా)

వివక్ష లేని సమాజం, మహిళలను గౌరవించే వ్యవస్థ కోసం, వారు ఎదగడానికి అవకాశం ఇచ్చే పరిస్థితుల కోసం కలిసి పనిచేద్దామని కృష్ణా జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌భాష పిలుపునిచ్చారు. గురువారం మధ్యాహ్నం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ సంయుక్తంగా నిర్వహించిన

సభలో మాట్లాడుతున్న కలెక్టర్ పి.రంజిత్‌భాష

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సదస్సులో వివిధ రంగాల్లో ప్రతిభను, ఆధిక్యతను, సాధికారతను సాధించిన మహిళ మణులను ఘనంగా సత్కరించారు. ముఖ్య అతిథిగా కలెక్టర్ రంజిత్‌భాష మాట్లాడుతూ సమాజంలో పురుషుల కన్నా శక్తి సామర్థ్యాలు, కుశాగ్ర బుద్ధితో యోచించే శక్తి మహిళలకే అధికంగా ఉన్నందున సమాజాన్ని తీర్చిదిద్దే విషయంలో మహిళలు అనేక కీలక రంగాల్లో ముందుంటున్నారని ప్రశంసించారు. ఆడపిల్ల చదువు ఇంటికి వెలుగు అని, బాలికలు బాగా చదువుకుని ఉన్నత స్థానాలకు అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రస్తుతం బాలికలు అన్ని రంగాల్లో బాలురతో సమానంగా అభివృద్ధి సాధిస్తున్నారన్నారు. వారి పట్ల తల్లిదండ్రులు ప్రేమాభిమానాలు చూపి ప్రోత్సాహం అత్యధికంగా అందించాలన్నారు. ఇటీవల ఐపిఎల్ ప్రపంచ క్రికెట్ కప్పుకు మన దేశ మహిళలు ఎంపికై తమ క్రీడా

జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారికను సత్కరిస్తున్న కలెక్టర్

నైపుణ్యాన్ని ప్రపంచానికి చూపుతున్నారన్నారు. కృష్ణాజిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పాల హారిక మాట్లాడుతూ పురుషులతో పాటు మహిళలకు సమాన హక్కులు కల్పించాలని, ప్రస్తుత సమాజంలో మహిళలపై జరుగుతున్న హింసను ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారన్నారు. ప్రతీ ఒక్కరూ అన్ని రంగాల్లో విశేషంగా రాణించాలన్నారు. ఒకరిపై ఆధారపడకుండా మహిళలు తమ సమస్యలు తామే పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. తమ కూతుళ్ళకు కొడుకులతో సమానంగా ఉన్నత విద్యను అందిస్తే పురుషులతో సమానంగా ఎదగగలరని చెప్పారు. జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ మాట్లాడుతూ ఆర్థిక స్వేచ్ఛ స్వావలంబన కోసం ప్రతి మహిళ కృషి చేయాలన్నారు. విద్య, ఆర్థిక స్వాతంత్ర్యం మీ గుప్పిట్లో ఉంటే ప్రపంచంలో ఎక్కడైనా మహోన్నతంగా రాణించొచ్చునన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇటీవల జరిగిన కబడ్డీ, ఖోఖో, బాల్ బ్యాడ్మింటన్, టెన్నికాయిట్, పరుగు పందెం పోటీల్లో విన్నర్స్, రన్నర్స్‌కు బహుమతులు అందజేశారు. వివిధ శాఖల జిల్లా మహిళాధికారులు, సన్మాన గ్రహీతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక జవహర్ పబ్లిక్ స్కూల్ బాలికలు ' మగువా..ఓ మగువా.. లోకానికి తెలుసా నీ విలువ ? మీ సహనానికి సరిహద్దు కలవా ? అంటూ ప్రదర్శించిన నృత్యం ఆహూతులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం నగరపాలక సంస్థ మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ, డిప్యూటీ మేయర్ తంటిపూడి కవిత, ముడా చైర్ పర్సన్ బొర్రా నాగ దుర్గ భవాని, జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు, డి ఆర్ డి ఎ, మెప్మా పి డి. పి.ఎస్ ప్రసాద్, ఐసిడిఎస్ పిడి సువర్ణ, ముడా వీసి రాజ్యలక్ష్మి, డి సి పి ఓ జాన్సన్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## యుద్ధప్రాతిపదికన కాల్వలకు మరమ్మతులు

### పమిడిముక్కల ఇరిగేషన్ ఎఇ సత్యనారాయణ

ప్రజాశక్తి-పమిడిముక్కల

రాబోయే ఖరీఫ్‌లో పంటల సాగునకు నీటి సమస్యలు తలెత్తకుండా కాల్వలకు మరమ్మతు పనులు చేపట్టామని పమిడిముక్కల మండల ఇరిగేషన్ ఎఇ సత్యనారాయణ చెప్పారు. స్థానిక ఇరిగేషన్ కార్యాలయం వద్ద ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. వీరంకిలాకు-మేడూరు ఛానల్ పరిధిలోని కాల్వలకు మరమ్మతులు చేయిస్తున్నామన్నారు.

కాల్వ గట్లను బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. గట్లు క్రమబద్ధీకరణ, గండ్లు పడిన ప్రాంతాల్లో పూడ్చివేత వంటి పనులు చేపడుతున్నామన్నారు. కాల్వలకు ఉధృతంగా నీటి ప్రవాహం వస్తే బలహీనంగా ఉన్న చోట్ల గండ్లు పడే అవకాశం ఉందన్నారు. అలాంటి ప్రాంతాలను గుర్తించి కాల్వ గట్లను బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. పమిడిముక్కల మండలంలో వ్యవసాయానికి అవసరమైన సాగునీరు కాల్వల ద్వారా సరఫరా అవుతోందన్నారు. కాల్వలోని పూడికలను తొలగించటంతోపాటు గట్ల బలోపేతానికి యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాబోయే ఖరీఫ్‌లో రైతులు, వ్యవసాయానికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు గాను ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. పంటల సాగునకు రైతులకు సకాలంలో నీరు అందించడానికి ప్రభుత్వ ప్రతిపాదన ప్రకారం ముందస్తుగానే పనులు పూర్తి చేయాలనే లక్ష్యంతో కృషిచేస్తున్నామన్నారు. వీరంకిలాకు-మేడూరు ఛానల్ ద్వారా మేడూరు,. హనుమంతపురం, కృష్ణాపురం గ్రామ పంచాయతీల పరిధిలోని పంట పొలాలకు సాగునీరు అందుతుందన్నారు. పామర్రు శాసనసభ్యులు కైలే అనిల్‌కుమార్, మండల అధికారుల సహాయ సహకారాలతో సకాలంలో ఇరిగేషన్ పనులు చేస్తామని చెప్పారు. ఇరిగేషన్ సమస్యల పరిష్కారానికి తాను శక్తివంచన లేకుండా కృషిచేస్తున్నానని సత్యనారాయణ చెప్పారు.

## 19న మెగా రక్తదాన శిబిరం

### లెజెండ్స్ సోషల్ సర్వీసెస్ టీమ్ అధ్యక్షులు పూతబోయిన అయ్యప్పస్వామి

ప్రజాశక్తి-కోడూరు

జిల్లా ప్రభుత్వ హాస్పటల్ బ్లడ్ బ్యాంక్, మచిలీపట్నం వారి సహకారంతో 9వ మెగా రక్తదాన శిబిరాన్ని కోడూరులోని శ్రీ వెంకట రామకృష్ణ థియేటర్ ప్రాంగణంలో ఈనెల 19న ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహిస్తున్నామని లెజెండ్స్ సోషల్ సర్వీసెస్ టీమ్ అధ్యక్షులు పూతబోయిన అయ్యప్ప స్వామి తెలిపారు. లెజెండ్స్

సోషల్ సర్వీసెస్ సంస్థను స్థాపించి 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ శిబిరాన్ని ఏర్పాటుచేశామని పేర్కొన్నారు. ఆపరేషన్స్, యాక్సిడెంట్స్, గర్భిణీ స్త్రీలు డెలివరీ సమయంలో రక్తం చాలా అవసరమవుతుందని పేర్కొన్నారు. రక్తాన్ని కృత్రిమంగా తయారు చేయలేమనీ, ప్రతిఒక్కరూ గొప్ప మనసుతో మరొకరికి రక్తం దానం చేయాలన్నారు. రక్తం తరచూ ఇవ్వడం వల్ల కేన్సర్ ముప్పు తప్పుతుందని పేర్కొన్నారు. రక్తదానం చేస్తే అనారోగ్యం పాలవుతామనేది అపోహ మాత్రమేనని వివరించారు. శరీరంలో రక్తకణాలు ఎప్పటికప్పుడు పుడుతూ చనిపోతూ ఉంటాయని తెలిపారు. రక్తదానం చేసిన తరువాత 24 గంటల నుండి 48 గంటల్లోపు తిరిగి రక్తం తయారు అవుతుందని తెలిపారు. తద్వారా నూతన ఉత్తేజం కలుగుతుందన్నారు. ప్రాణాన్ని నిలబెట్టే అవకాశం ప్రతిఒక్కరికీ ఉందన్నారు. దాన్ని సమర్థవంతంగా వినియోగించుకుని ఈ శిబిరంలో ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేయాల్సిందిగా కోరారు. గత కొన్ని సంవత్సరాలుగా తమ సంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలకు నిరంతరం సేవలు అందించటమే ధ్యేయంగా కృషిచేస్తున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు మెరుగైన సేవలు అందించటానికి గాను తాము ఈ మెగా రక్తదాన శిబిరానికి శ్రీకారం చుట్టామన్నారు. ఈ కార్యక్రమంలో లెజెండ్స్ సోషల్ సర్వీసెస్ టీం సభ్యులు మాచర్ల నారాయణ, బడే నాని, బండే జయ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## కెఆర్‌యు సిడిసి డీన్‌గా రామశేఖరరెడ్డి

మచిలీపట్నం రూరల్ : కృష్ణా యూనివర్సిటీ కాలేజ్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ (సిడిసి) డీన్‌గా రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ డి.రామ శేఖరరెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ప్రవేశాల విభాగం డైరెక్టర్‌గా, యూనివర్సిటీ పరీక్షల విభాగం నియంత్రణాధికారిగా, శిక్షణ, ఉపాధి కల్పన, ప్రాంగణ ఎంపికల అధికారిగా పనిచేశారు. యూనివర్సిటీ పరిపాలనా అంశాల్లో విశిష్ట అనుభవం గల రామశేఖర రెడ్డి నియామకం కాలేజ్ డెవలప్మెంట్ కౌన్సిల్ పురోభివృద్ధికి దోహదపడుతుందని సహచర అధ్యాపకులు ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా బాధ్యతలు చేపట్టిన రామశేఖరరెడ్డిను పలువురు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది కలిసి అభినందనలు తెలిపారు.

మాట్లాడుతున్న యాజమాన్య కమిటీ సభ్యులు వెంకట్ మోటపర్తి, వేదికపై ప్రిన్సిపల్ శ్రీనివాసరావు తదితరులు

## వికెఆర్‌లో ఘనంగా ఫేర్వెల్ వేడుకలు

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరం మండలం కేసరపల్లి వేములపల్లి కోదండ రామయ్య కళాశాల (వికెఆర్)లో సిఇసి సెకండియర్ (ద్వితీయ సంవత్సరం) విద్యార్థులు గురువారం కళాశాల ఆవరణలో ఫేర్ వెల్ డే వేడుకలు అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కళాశాల యాజమాన్య కమిటీ అధ్యక్షులు వెంకట్ మోటపర్తి మాట్లాడుతూ భవిష్యత్తులో ఉన్నత స్థానాలు సాధించినా పుట్టిన ఊరును, చదువు చెప్పిన ఉపాధ్యాయులను,చదువుకున్న కళాశాలలను గౌరవించాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు చదువుతోపాటు పాటు క్రమశిక్షణ కూడా అంతే ముఖ్యమని పేర్కొన్నారు. కళాశాల యాజమాన్య కమిటీ సెక్రటరీ జివిఎల్ఎన్ ప్రసాద్ మాట్లాడుతూ వికెఆర్‌లో చదువుకున్న ఎంతోమంది ఐఎఎస్‌లు, ఐపిఎస్‌లు, కలెక్టర్లు, ఇంజనీర్లు అయ్యారని గుర్తు చేశారు. మీరు కూడా బాగా చదువుకొని ఆ స్థాయికి వెళ్లి కళాశాల పేరును మరింత ఇనుమడింప చేసేందుకు పాటుపడాలని కోరారు. కృషి, పట్టుదల మీ ఆయుధాలైతే జీవితంలో మీరు అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవచ్చని అభిప్రాయపడ్డారు. ప్రిన్సిపాల్ డి.శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులుగా మొదలైన మీ జీవితం అభివృద్ధిలో ముందుకు వెళుతూ తిరిగి ఇదే కళాశాలకు పెద్ద ప్రొఫెసర్లుగా, అధికారులుగా వస్తే ఆ రోజు మాకు నిజమైన సంతోషం కలుగుతుందని వివరించారు. అనంతరం అతిథులు, అధ్యాపకులను దుశ్శాలువాలతో ప్రత్యేకంగా సన్మానించి తమ అభిమానం చాటుకున్నారు. ఆ తర్వాత విద్యార్థినులు విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు, సినిమా పాటలకు వేసిన స్టెప్పులు అందరిలో నూతన ఉత్తేజాన్ని నింపాయి. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు లలితబాయి, బాలచంద్రుడు, ఆర్. శ్రీనివాసరావు, తేజ కుమారి, జనని, వెన్నెల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ పూడికతీత పనులు ప్రారంభం

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరం మండలం బుద్ధవరం పంచాయతీ పరిధిలోని దావాజీగూడెం రమణమ్మ చెరువులో డ్రైనేజీ పూడిక తీత పనులను గురువారం సర్పంచ్ బడుగు బాలమ్మ ప్రారంభించారు. రమణమ్మ చెరువు ప్రాంతంలో ఉన్న వారంతా నిరుపేదలు కావడంతో వారికి మురుగు సమస్యలు లేకుండా చేయడానికి డ్రైనేజీ పూడిక తీత పనులు చేపట్టామని ఆమె చెప్పారు. మురుగు నీరు లేకుండా చేయడం వల్ల దోమల సమస్య రాదని, ద్వారా ప్రజలు అంటూ రోగాల భారిన పడకుండా ఉంటారని తెలిపారు. సిమెంట్ రోడ్లు, గ్రావెల్ రోడ్లు వేయడానికి ప్రతిపాదనలు పెట్టామని తెలిపారు. వేసవిలో మంచినీటి సమస్య రాకుండా చర్యలు తీసుకుంటున్నామని ఆమె వివరించారు. పంచాయతీ కార్యదర్శి సత్యబాబు మాట్లాడుతూ.. డ్రైనేజీలలో చెత్తాచెదారం, కాగితాలు, ప్లాస్టిక్ కవర్లు వేయకుండా ఉండాల్సిన బాధ్యత స్థానికులపై ఉందన్నారు. చెత్త వేయడం వల్ల డ్రైనేజీ ఊడిపోయి మురుగునీరు ఎక్కడి అక్కడే ఉంటుందని తద్వారా రోగాలు వస్తాయన్నారు. పంచాయతీ చేపడుతున్న కార్యక్రమాలను అందరికీ అర్థమయ్యేలా వివరించారు. ఈ కార్యక్రమంలో 8 వ వార్డు సభ్యురాలు జరీనా పాల్గొన్నారు.

పనులను పర్యవేక్షిస్తున్న బుద్ధవరం సర్పంచ్ బడుగు బాలమ్మ

# అన్ని రంగాలలోనూ మహిళలు అభివృద్ధి

## వైఎస్ఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం విసి బాబ్జి

**ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :** విద్య, వైద్య, క్రీడలు, సామాజిక, సాంస్కృతిక అంశాలలో అన్ని రంగాలలో మహిళలు ముందుంటున్నారని, డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ కె.బాబ్జి అన్నారు. ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ఆధ్వర్యంలో డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయంలో యూనివర్శిటీ ఎన్ఎస్ఎస్ సెల్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్య వక్తగా పాల్గొన్న యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ కె.బాబ్జి మాట్లాడుతూ నేడు మహిళలు పురుషులతో పాటు సమానంగా రాణిస్తున్నారని, రానున్న కాలంలో మహిళలు అన్ని రంగాలలో ముందుకు వెళుతు, పురుషుల కన్నా ధీటుగా రాణిస్తారని అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ నర్సింగ్ కళాశాల వేడుకలను నిర్వహించడం పట్ల కళాశాల యాజమాన్యాన్ని అభినందించారు. ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. రాధా రమణశ్రీ మాట్లాడుతూ మహిళా దినోత్సవం సందర్భంగా ఎన్ఎస్ఎస్ వలంటీర్లకు పలు పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందచేసినట్లు తెలిపారు. యూనివర్శిటీ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పలు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కె. పద్మావతి, అసిస్టెంట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వై.వరలక్ష్మి, నర్సింగ్ కళాశాల విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, నర్సింగ్ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## పేరుమార్పు

నా పేరు చీరాల కృష్ణకిషోర్, **S/o** చీరాల చంద్రశేఖర్, డోర్ నెం. 21-10-8/4, శ్రీనగర్ కాలనీ, 2వ లైన్, సత్యనారాయణపురం, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా. నా కుమార్తె ప్రస్తుత పేరు **CHIRALA RAKSHA NAIDU** నుండి **GENESIS CHIRALA** గా చట్టబద్ధముగా పేరు మార్పు చేయడమైనది. నేటి నుండి **GENESIS CHIRALA** గా పిలవబడును.

## కలప బహిరంగ వేలము ప్రకటన

ఆర్.ఓ.సి. నెం. **తేది : 9-3-2023**

తోట్లవల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని టేకుచెట్లు-4, వేప-1, నిద్రగన్నేరు-1 మొత్తము 6 చెట్లు కలప వేలం వేయుటకుగానూ ఈ దిగువ తెలిపిన తేదీల్లో మరియు సమయముల్లో వేలము నిర్వహించబడును.

| వ.నెం. | వివరము | తేదీ, సమయం | ధరావత్తు సొమ్ము |
|---|---|---|---|
| 1. | జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, తోట్లవల్లూరు ఆవరణలో గల టేకుచెట్లు-4, వేప-1, నిద్రగన్నేరు-1 చెట్ల కలప వేలము | 17-03-2023 ఉదయం 11 గం.లకు | 11,000/- |

**పాట జరుగు ప్రదేశము :** ఆ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో
**షరతులు** :- పాటలో పాల్గొనువారు ఈ దిగువ నిబంధనలు తప్పనిసరిగా పాటించవలెను.
1) పాటలో పాల్గొనువారు ముందుగా ధరావత్తు సొమ్ము చెల్లించి పాటలో పాల్గొనవలెను.
2) హెచ్చుపాటదారుని పేరు పాట కొట్టివేయబడును.
3) సరి అయిన పాట రాలేదని మరియు పాట సంతృప్తికరంగా లేదని భావించిన యెడల పాట వాయిదా వేయుటకు మరియు నిలుపుదల చేయుటకు ఎట్టి కారణము చూపకనే పాటను రద్దు చేయుటకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారికి పూర్తి అధికారము కలదు.
4) హెచ్చు పాటదారుని పేర పాట కొట్టివేసిన వెంటనే పాట సొమ్ములో సగం సొమ్ము చెల్లించి రశీదు పొందవలెను. మిగతా సొమ్ము పాట జరిగిన వారంరోజుల లోపుగా చెల్లించి భవనం పడగొట్టవలెను.
5) పాట ఖరారు అయిన తదుపరి భవనంలో కలప, వగైరా సొత్తుకు మీరే కాపలా కాసుకొనవలెను.
6) కలప పాడుకొన్న సమయంలో కష్టనష్టాలు సంభవించిన పాటదారుడే పూర్తి బాధ్యత వహించవలెను.
7) పాటదారుని మినహా పాటలో పాల్గొని ధరావత్తు సొమ్ము చెల్లించిన వారికి, వారి ధరావత్తు సొమ్ము వెంటనే చెల్లించబడును.

సం॥ ప్రధానోపాధ్యాయులు,
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తోట్లవల్లూరు.

## గ్రామ పంచాయితి కార్యాలయం, మల్కాపురం

జగ్గయ్యపేట మండలం, ఎన్‌టిఆర్ జిల్లా.
**టెండర్ ప్రకటన** **తేది : 09-03-2023**

ఎన్‌టిఆర్‌జిల్లా, జగ్గయ్యపేట మండలం, మల్కాపురం గ్రామ పంచాయితి నందు ది.01-04-2023 నుండి 31-03-2024 వరకు ఒక సంవత్సర కాలం కాంట్రాక్టు పద్ధతిపై ఈ దిగువ తెలిపిన పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండరు ది. 13-03-2023 తేదీ మధ్యాహ్నం 12 గం.ల వరకు స్వీకరించబడును. అదేరోజు మధ్యాహ్నం 3 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును. టెండరు షరతులు, ఇతర విషయములు కార్యాలయ పనివేళల యందు తెలుసుకొనవచ్చును.

| వ.నెం. | పనివివరాలు | కాలపరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1. | మంచినీటి నిర్వహణ-1ఒక్కరు | 01-04-2023 నుండి 31-03-2024 | 5,000/- |
| 2. | పారిశుధ్య పనులు-5 వ్యక్తులు | 01-04-2023 నుండి 31-03-2024 | |
| 3. | వీధి దీపములు నిర్వహణ-1ఒక్కరు | 01-04-2023 నుండి 31-03-2024 | |

**గమనిక :** గతంలో అనుభవం వున్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. పంచాయితి నిధులు నిల్వలను బట్టి పేమెంట్ చెల్లించబడును. టెండర్లను స్వీకరించుటకు లేదా తిరస్కరించుటకు పంచాయితి వారికి పూర్తి అధికారం కలదు.

సం॥ అంబోజి విద్యాసాగర్
సర్పంచ్
గ్రామ పంచాయితి మల్కాపురం
జగ్గయ్యపేట మండలం,ఎన్‌టిఆర్‌జిల్లా

సం/- ఎ.శ్రావణ్‌కుమార్
పంచాయితి కార్యదర్శి,
గ్రామ పంచాయితి మల్కాపురం
జగ్గయ్యపేట మండలం,ఎన్‌టిఆర్‌జిల్లా

## గ్రామ పంచాయితి కార్యాలయం, వేదాద్రి

జగ్గయ్యపేట మండలం, ఎన్‌టిఆర్ జిల్లా.
**టెండర్ ప్రకటన** **తేది : 09-03-2023**

ఎన్‌టిఆర్‌జిల్లా, జగ్గయ్యపేట మండలం, వేదాద్రి గ్రామ పంచాయితి నందు ది.01-04-2023 నుండి 31-03-2024 వరకు ఒక సంవత్సర కాలం కాంట్రాక్టు పద్ధతిపై ఈ దిగువ తెలిపిన పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండరు ది. 13-03-2023 తేదీ మధ్యాహ్నం 12 గం.ల వరకు స్వీకరించబడును. అదేరోజు మధ్యాహ్నం 3 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును. టెండరు షరతులు, ఇతర విషయములు కార్యాలయ పనివేళల యందు తెలుసుకొనవచ్చును.

| వ.నెం. | పనివివరాలు | కాలపరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1. | మంచినీటి నిర్వహణ-1ఒక్కరు | 01-04-2023 నుండి 31-03-2024 | 5,000/- |
| 2. | పారిశుధ్య పనులు-5 వ్యక్తులు | 01-04-2023 నుండి 31-03-2024 | |
| 3. | వీధి దీపములు నిర్వహణ-1ఒక్కరు | 01-04-2023 నుండి 31-03-2024 | |

**గమనిక :** గతంలో అనుభవం వున్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. పంచాయితి నిధులు నిల్వలను బట్టి పేమెంట్ చెల్లించబడును. టెండర్లను స్వీకరించుటకు లేదా తిరస్కరించుటకు పంచాయితి వారికి పూర్తి అధికారం కలదు.

సం॥ గుడారు పేరయ్య
సర్పంచ్
గ్రామ పంచాయితి వేదాద్రి
జగ్గయ్యపేట మండలం,ఎన్‌టిఆర్‌జిల్లా

సం/- ఎ.శ్రావణ్‌కుమార్
పంచాయితి కార్యదర్శి,
గ్రామ పంచాయితి వేదాద్రి
జగ్గయ్యపేట మండలం, ఎన్‌టిఆర్‌జిల్లా

## గ్రామ పంచాయితి కార్యాలయం, బండిపాలెం

జగ్గయ్యపేట మండలం, ఎన్‌టిఆర్ జిల్లా.
**టెండర్ ప్రకటన** **తేది : 09-03-2023**

ఎన్‌టిఆర్‌జిల్లా, జగ్గయ్యపేట మండలం, బండిపాలెం గ్రామ పంచాయితి నందు ది.01-04-2023 నుండి 31-03-2024 వరకు ఒక సంవత్సర కాలం కాంట్రాక్టు పద్ధతిపై ఈ దిగువ తెలిపిన పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండరు ది. 13-03-2023 తేదీ మధ్యాహ్నం 12 గం.ల వరకు స్వీకరించబడును. అదేరోజు మధ్యాహ్నం 3 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును. టెండరు షరతులు, ఇతర విషయములు కార్యాలయ పనివేళల యందు తెలుసుకొనవచ్చును.

| వ.నెం. | పనివివరాలు | కాలపరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1. | మంచినీటి నిర్వహణ-2 వ్యక్తులు | 01-04-2023 నుండి 31-03-2024 | 5,000/- |
| 2. | పారిశుధ్య పనులు-6 వ్యక్తులు | 01-04-2023 నుండి 31-03-2024 | |
| 3. | వీధి దీపములు నిర్వహణ-1ఒక్కరు | 01-04-2023 నుండి 31-03-2024 | |

**గమనిక :** గతంలో అనుభవం వున్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. పంచాయితి నిధులు నిల్వలను బట్టి పేమెంట్ చెల్లించబడును. టెండర్లను స్వీకరించుటకు లేదా తిరస్కరించుటకు పంచాయితి వారికి పూర్తి అధికారం కలదు.

సం॥ నెమలి ఏలిశమ్మ
సర్పంచ్
గ్రామ పంచాయితి బండిపాలెం
జగ్గయ్యపేట మండలం, ఎన్‌టిఆర్‌జిల్లా

సం/- ఎ.శ్రావణ్‌కుమార్
పంచాయితి కార్యదర్శి,
గ్రామ పంచాయితి బండిపాలెం
జగ్గయ్యపేట మండలం,ఎన్‌టిఆర్‌జిల్లా

## ధన్యజీవి అల్లంశెట్టి సత్యనారాయణ

**(మొదటి పేజీ తరువాయి)**

బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ జాతీయ నాయకులు పి.అశోక్ బాబు, పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు కెఎస్‌సి.బోస్, శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ ఏ.కమల మాట్లాడుతూ సత్యనారాయణ మృతి తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందన్నారు. విజయవాడ టెలికాం శాఖలో సిపిఎం శాఖా కార్యదర్శిగా పనిచేశారని పేర్కొన్నారు. బిఎస్ఎన్ఎల్‌లో రిటైరైన తర్వాత పర్యావరణ పరిరక్షణకు గ్రీన్‌ట్రిబ్యునల్, సుప్రీంకోర్టులో ప్రభుత్వాలపై కేసులు వేసి గెలిచారని అన్నారు. కాలుష్యానికి వ్యతిరేకంగా, పక్షుల ప్రేమికుడిగా ఉన్నారని పేర్కొన్నారు. ప్రభుత్వరంగ సంస్థల పరిరక్షణకు పోరాడారని తెలిపారు. ఉద్యోగంలో ఉండగా, అనేక ఆటుపోట్లను తట్టుకొని పనిచేశారని తెలిపారు. ఇబ్బందుల్లో ఉన్న ప్రజాసంఘాల కార్యకర్తలకు తోడ్పాటు అందించేవారని గుర్తుచేశారు. సత్యనారాయణ మతి సిపిఎంకు,ప్రజా ఉద్యమాలకు తీరని లోటని పేర్కొన్నారు. సత్యనారాయణ కుమారుడు రఘుబాబు మాట్లాడుతూ తన తండ్రి తాను నమ్మిన సిద్ధాంతం ప్రకారం తమను పెంచారని, అప్పుడప్పుడు తమకు పరీక్ష పెట్టేవారని అన్నారు. సభకు వచ్చిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. సిపిఎం మండల కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు వందన సమర్పణ చేశారు. సత్యనారాయణ భార్య, కుమార్తె, బంధువులు, చిన్ననాటి మిత్రులుతోపాటు ప్రజా సంఘాల నాయకులు ఎస్‌కె.ఖాసీ, ఎస్‌కె.మస్తాన్, నారిన వెంకట్రావు, పంచకర్ల రంగారావు, పి.పాతాల లక్ష్మి, ఎన్ఎ.శాస్త్రి తదితరులు ఆయన చిత్రం పటం వద్ద నివాళులర్పించారు. ఆయన కుటుంబానికి సానుభూతి తెలిపారు.

## CHANGE OF NAME

**I, SHAHIRA (Old Name),** W/o. Fawwaz Motheshum, Resident of Door No.27-18-1, Congress Office Road, Governorpet, Vijayawada, NTR District, A.P. My Name has been changed to **SHAHIRA KAZIA (New Name)** Hereafter my name is known as **SHAHIRA KAZIA**.

## CHANGE OF NAME

I, **YALAVARTI SREENIVASA RAO (Old Name)** S/o. Yalavarthi Koteswara Rao, R/o. D.No. 10-276-E1, 4th Lane, Near TTD Kalyana Mandapam, Rajendra Nagar, Gudivada, Krishna Dist. A.P. I, declare that I have changed my name to **YALAVARTHI SRINIVASA RAO (New Name)**. Hereafter my name is known as **YALAVARTHI SRINIVASA RAO** only.

## CHANGE OF NAME

**I, SRINIVAS THARUN CHOUDARY JAGARLAMUDI (Old Name),** S/o. Late Jagarlamudi Jagan Mohan, Resident of Flat No.G503, Krishna Godavari Apartments, Sri Rama Chandra Nagar, behind Ayush Hospital, Vijayawada, Krishna District-520008, A.P. My Name has been changed to **SRINIVAS THARUN CHOWDARY JAGARLAMUDI (New Name)** Hereafter my name is known as **SRINIVAS THARUN CHOWDARY JAGARLAMUDI**.

## IN THE COURT OF THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL CUM Ist ADDL DIST JUDGE AT SURYAPET
### O.P NO. 94 OF 2019

**Between:**

కేశమోని రమేష్. ...... పిటీషనరు

మరియు

1. గోడి అనిల్ కుమార్
2. జనరల్ మేనేజర్ A.P.S.R.T.C ముషీరాబాద్, హైదరాబాద్.

.....రెస్పాండెంట్స్

టు,R1,
గోడి అనిల్ కుమార్ S/o జయనందమ్ వయస్సు: 40 సం॥లు, వృత్తి: APSRTC డ్రైవరు, విజయవాడ డిపో, R/o బేతవోలు గ్రా॥ మం: గుడివాడ, కృష్ణాజిల్లా.

పైన తెలిపిన పిటీషనరు పై గౌరవనీయ కోర్టులో సెక్షను 166 యం.వి. యాక్టు 1988 మరియు రూల్స్ 455 ఆంధ్రప్రదేశ్ యం.వి యాక్టు రూల్స్ 1989 ప్రకారం ప్రమాద నష్టపరిహారం గురించి కేసు వేయడమైనది.

పై కేసులో మీలోని మొదటివారికి కోర్టు ద్వారా, పోస్టుద్వారా, పంపిన నోటీసు ముట్టక తిరిగి వచ్చినది. పై కేసు మీ హాజరు నిమిత్తం **ది.10-04-2023** న కలదు. కావున మీరు ఆరోజున పై కోర్టుయందు స్వయంగా గాని, లేదా న్యాయవాది ద్వారా గాని ఉదయం 10:30 గం॥లకు హాజరు కాగలరు. లేనిచో పై కేసు మీ పరోక్షంలో తీర్పు చెప్పబడును.

**//కోర్టు వారి అనుమతితో//**

ఇట్లు
**గాదె వెంకటరెడ్డి**
M.A.,LLB
అడ్వకేట్, సూర్యాపేట.
Cell: 9908359615

## IN THE COURT OF THE HON'BLE V JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT :: HYDERABAD
### O.S No. 492 OF 2022

Between:
Union Bank of India, (erstwhile Andhra Bank merged in UBI) Credit Card Division, Koti, Hyderabad, represented by the Manager

....Plaintiff

And

Sri Tatineni Raghava Rao, S/o. Sri T. Krishna Murthy, aged about 68 years., Occ: Retd- employee R/o. A-9,Lavany Apartments, Boya Madhvarao Street, Mogal Raja Puram, Bandula Aoddi Road, Vijayawada-520010, AP.

...Defendant

The plaintiff filed the above numbered suit against you, for recovery of Rs.1,65,878-07Ps (Rupees One lakh sixty-five thousand eight hundred and seventy eight and paise seven only) together with subsequent interest @ 2.95% per month compounded monthly and service charges from date of suit till realisation and costs and the same stands posted to **16-03-2023** for your appearance in person or through duly appointed Advocate at **10-30**A.M and if you fail to so appear, the matter will be decided on merits, in your absence.

(BY ORDER OF THE COURT)
**Sd/- (S.VIKRAMADITYA BABU)**
Counsel for the Plaintiff
H.No.16-11-16/T/5,West Prasanth Nagar Colony, Moosarambagh, Hyderabad-500 036

## గ్రామ పంచాయతీ కార్యాలయం - పెనమకూరు

టెండరు ప్రకటన

**ఆర్ఓసినెం.1/2023** **తేది. 07-3-2023**

కృష్ణాజిల్లా, తోట్లవల్లూరు మండలం పెనమకూరు గ్రామ పంచాయతీ నందు 1-4-2023 నుండి 31-3-2024 వరకు అనగా ఒక సంవత్సర కాలము ఈ దిగువ తెలిపిన సిబ్బంది సేవలను కాంట్రాక్ట్ లేబర్ పద్ధతిపై పని చేయుటకు ది. 13-3-2023వ తేదిన మధ్యాహ్నం 01-00 గ॥లకు సీల్డు టెండర్లు పంచాయితీ కార్యదర్శిచే గాని వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు స్వీకరించబడి అదే రోజు సాయంత్రం 04-00 గంటలకు టెండరు దారుల సమక్షంలో టెండర్లు తెరువబడును.

| వ.నెం. | పని వివరం | పనికాలము | ధరావత్తు |
|---|---|---|---|
| 1. | వీధులు శుభ్రపరుచుటకు 4 వ్యక్తుల సేవలు (స్వీపర్లు) | 1-4-2023 నుండి 31-3-2024 వరకు | రూ. 1000/- |
| 2. | ట్యాంక్ వాచర్ P.W.S. స్కీమ్ నిర్వహణ 1వ్యక్తి సేవలు | " | రూ. 1000/- |
| 3. | వీధి దీపములు రిపేర్లు స్విచ్ బోర్డు ఆపరేషన్ 1వ్యక్తి సేవలు | " | రూ.1000/- |

**గమనిక:** 1. గతంలో అనుభవం ఉన్న వారికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వబడును. 2. పంచాయతీ నిధుల లభ్యతను బట్టి వేతనం చెల్లింపు. 3. టెండర్లు నిర్వహించుటకు లేదా రద్దు చేయుటకు పంచాయతీ వారికి పూర్తి అధికారము కలదు.

శ్రీమతి ఎన్. గంగాభవాని
సర్పంచ్
గ్రామ పంచాయితీ, పెనమకూరు

సం// కె. పిచ్చయ్య
గ్రామ పంచాయితీ కార్యదర్శి
పెనమకూరు, తోట్లవల్లూరు (మం)

## గ్రామ పంచాయతీ కార్యాలయం- కనకవల్లి

టెండరు ప్రకటన

**ఆర్ఓసినెం.1/2023** **తేది. 07-3-2023**

కృష్ణాజిల్లా, తోట్లవల్లూరు మండలం, కనకవల్లి గ్రామ పంచాయతీ నందు 1-4-2023 నుండి 31-3-2024 వరకు అనగా ఒక సంవత్సర కాలము ఈ దిగువ తెలిపిన సిబ్బంది సేవలను కాంట్రాక్ట్ లేబర్ పద్ధతిపై పని చేయుటకు ది. 14-3-2023వ తేదిన మధ్యాహ్నం 01-00 గ॥లకు సీల్డు టెండర్లు పంచాయితీ కార్యదర్శిచే గాని వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు స్వీకరించబడి అదే రోజు సాయంత్రం 04-00 గంటలకు టెండరు దారుల సమక్షంలో టెండర్లు తెరువబడును.

| వ.నెం. | పని వివరం | పనికాలము | ధరావత్తు |
|---|---|---|---|
| 1. | వీధులు శుభ్రపరుచుటకు 2 వ్యక్తుల సేవలు (స్వీపర్లు) | 1-4-2023 నుండి 31-3-2024 వరకు | రూ. 1000/- |
| 2. | ట్యాంక్ వాచర్ P.W.S. స్కీమ్ నిర్వహణ 1వ్యక్తి సేవలు | " | రూ. 1000/- |
| 3. | వీధి దీపములు రిపేర్లు స్విచ్ బోర్డు ఆపరేషన్ 1వ్యక్తి సేవలు | " | రూ.1000/- |

**గమనిక:** 1. గతంలో అనుభవం ఉన్న వారికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వబడును. 2. పంచాయతీ నిధుల లభ్యతను బట్టి వేతనం చెల్లింపు. 3. టెండర్లు నిర్వహించుటకు లేదా రద్దు చేయుటకు పంచాయతీ వారికి పూర్తి అధికారము కలదు.

సం॥ శ్రీ పి.వి.నరసింహశర్మ
సర్పంచ్
గ్రామ పంచాయితీ, కనకవల్లి

సం// కె. పిచ్చయ్య
గ్రామ పంచాయితీ కార్యదర్శి
కనకవల్లి, తోట్లవల్లూరు (మం)

ఆరోగ్య కేంద్రం ప్రారంభంలో పేర్ని నాని, మేయర్

# మరింత చేరువలో వైద్య సేవలు : పేర్ని

**ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్**

వైద్య సదుపాయాలు కల్పించి పట్టణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలను మరింత చేరువ చేస్తున్నామని మాజీ మంత్రి, స్థానిక శాసన సభ్యులు పేర్ని వెంకట్రామయ్య(నాని) అన్నారు. గురువారం ఆయన చిలకలపూడిలో నవీకరించిన అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ భవనానికి ఆయన ప్రారంభోత్సవం చేశారు. అందిస్తున్న వైద్య సేవలు, మందుల రకాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పేర్ని నాని మాట్లాడుతూ భవనానికి మరమ్మతులను పూర్తి చేసుకొని ప్రజలకు పూర్తి స్థాయిలో వైద్య సేవలను అందించడానికి అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. ఈ హెల్త్ సెంటర్ 9 సచివాలయాల పరిధిలోని 36 వేల మందికి పైగా అన్ని రకాల వైద్య సేవలను అందిస్తోందన్నారు. 172 రకాల మందులు, 33 రకాల సర్జికల్స్, 63 రకాల టెస్టులు అందుబాటులో ఉంటాయన్నారు. 0-5 మధ్య వయస్సు పిల్లలకు ఇమ్యునైజేషన్ అందించడంతో పాటు ప్రతి నెల 9,10 తేదీల్లో ప్రధాన మంత్రి సురక్షా మాతృత్వ అభియాన్ ద్వారా గర్భిణీ స్త్రీలకు నిపుణులైన డాక్టర్ల పర్యవేక్షణలో ప్రత్యేక వైద్య సేవలు అందిస్తారన్నారు. నగర మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ, డిప్యూటీ మేయర్ తంటిపూడి కవిత,డిఎంఅండ్ హెచ్ డా. జి.గీతాబాయి, డా. దీప్తి, కార్పొరేటర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కవర్లు తొడిగితే అరటి గెలలకు నాణ్యత

## తోట్లవల్లూరు మండల ఉద్యానవన శాఖ అధికారి చందు జోసఫ్ సంద్రం

కవర్లు తొడిగే విధానాన్ని చూపుతున్న జోసఫ్‌సంద్రం

**ప్రజాశక్తి-తోట్లవల్లూరు**

అరటి గెలలకు కవర్లు తొడగటం ద్వారా అధిక దిగుబడితోపాటుగా మరింత నాణ్యతగా కాయలు ఉంటాయని మండల ఉధ్యానవన శాఖాధికారి చందు జోసఫ్ సంద్రం అన్నారు. మండలంలోని భద్రిరాజుపాలెంలోని అరటి రైతులకు తోటబడి కార్యక్రమంలో భాగంగా అరటి సాగులో మెళకువలు-అధిక దిగుబడి నాణ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చందు జోసఫ్ సంద్రం మాట్లాడారు. సంచులు తొడగడం ద్వారా గెలలను అధిక ఉష్ణోగ్రత నుంచి కాపాడుకోవచ్చునన్నారు. కాయలపై ఎలాంటి మచ్చలు లేకుండా పెంచుకోవచ్చునన్నారు. పండ్ల పగుళ్లను నివారిస్తుందన్నారు. పండు ఈగ, తామర పురుగు, ఇతర హానికరమైన పురుగుల నుంచి కాపాడుకోవచ్చని వివరించారు. పురుగుమందులు, ఇతర రసాయనిక పురుగుమందుల అవశేషాలు పండ్లపై ఉండబోవన్నారు. పక్షులు, జంతువుల నుండి రక్షిస్తుందన్నారు. ఈ కవరు గెలలను రక్షిస్తుందని,సహజకరమైన రంగును పెంచుతుందన్నారు. ఏకరీతి పరిమాణం గల పండ్లను పొందొచ్చునన్నారు.

## డయల్ యువర్ డిఎం కార్యక్రమం

**మచిలీపట్నం అర్బన్ :** ప్రయాణికుల సమస్యలు, అభ్యర్థనలు నేరుగా తెలుసుకోవడానికి, సత్వరమే పరిష్కరించే దిశగా, ఒక వారధిలా డయల్ యువర్ డిఎం ఉపయోగపడుతోందని ఆర్టీసీ బందరు డిపో డిఎం టి.పెద్ది రాజు తెలిపారు. స్థానిక ఆర్టీసి డిపో కార్యాలయంలో నుంచి ప్రయాణికుల సమస్యలను నేరుగా తెలుసుకోవడానికి డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మచిలీపట్నం నుండి భీమవరరానికి కృత్తివెన్ను మీదగా బస్సు సర్వీసు కోరారన్నారు. మచిలీపట్నం నుండి ఏలూరుకు నాన్ స్టాప్ బస్సులను లిమిటెడ్ హాల్ట్ సర్వీసులుగా నడపాలని కొంత మంది ప్రయాణికుల నుండి అభ్యర్థన వచ్చిందన్నారు. ద్వారకా తిరుమల ప్రతిరోజూ బస్సు సర్వీస్ నడిపేలా చర్యలు తీసుకోవాలని మరి కొంత మంది కోరారన్నారు. మచిలీపట్నం నుండి కాలేశ్వర మార్కెట్‌కి నిత్యం వెళ్ళవలసి వస్తుందని, ప్రతి రెండు గంటలకు చూడాలని అభ్యర్థన వచ్చిందని తెలిపారు.

## పందుల గుడిసెలు తొలగించాలని వినతి

**చల్లపల్లి :** మండల పరిధిలోని వాటర్ ట్యాంక్ సమీపంలో పందుల గుడిసెలు ఉండటంతో వ్యాధులు ప్రభలుతాయనే భయాన్ని గ్రామస్తులు వ్యక్తంచేస్తున్నారు. పందుల నుండి వెలువడే మల విసర్జనలు, వ్యర్థ పదార్థాలతో దుర్వాసన వెదజల్లుతోందని ఆ ప్రాంతవాసులు ఆరోపిస్తున్నారు. మంచినీరు కలుషితమయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తొలగించాలని అధికారులకు ఎన్నిసార్లు మొర పెట్టుకున్నా ఫలితం లేకుండా పోయిందని పేర్కొంటున్నారు.ఇప్పటికైనా స్పందించి వేరే ప్రాంతానికి పందుల గుడిసెలను తరలించే ఏర్పాటుచేయాలని కోరుతున్నారు.

## వృద్ధులకు అన్నదానం

**చల్లపల్లి :** క్రాంతి జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం చదువుతున్న పేద విద్యార్థిని జంపాన తులసికి అక్షయ మొబైల్స్ నిర్వాహకుడు అడపా రవి స్నేహితుడు, ప్రవాస భారతీయుడు(కెనడా) పెదకళ్లేపల్లికి చెందిన సందు నరసింహారావు అందించిన ఆర్థిక సహాయం రూ.6500 చల్లపల్లి ఎస్సై చినబాబు అందజేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ సహాయాన్ని అందజేశారు. అనంతరం స్థానిక సీయోను వద్ధాశ్రమంలో అనాథ వృద్ధులకు భోజనాలు పెట్టి, పండ్లు-కేకులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో అడపా రవి పాల్గొన్నారు.

## అయ్యంకి వెంకట రమణయ్యకు నివాళి

**అవనిగడ్డ :** గ్రంథాలయ పితామహుడు కీర్తిశేషులు అయ్యంకి వెంకటరమణయ్య వర్ధంతిని అవనిగడ్డ ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో గురువారం నిర్వహించారు. వెంకటరమణయ్య చిత్రపటానికి పాఠకులు, గ్రామ ప్రముఖులు పూలదండలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి జె.ప్రభుదాస్, కృష్ణారావు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘంటసాలలో కళాజాతా

**ఘంటసాల :** ఘంటశాల గ్రామ పంచాయతీ పరిధిలోని పిహెచ్‌సి ఆవరణలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ వారి ఆధ్వర్యంలో కళాకారుల బృందం వారిచే కళా జాతా ప్రదర్శన కార్యక్రమం గురువారం నిర్వహించారు. భ్రూణహత్యలు నేరమని వివిధ చట్టాల గురించి వివరించారు. గుడివాడకు చెందిన కళా భారతి, మిరియాల శేఖర్ బాబు బృందం ఆధ్వర్యంలో ఈ ప్రదర్శన జరిగింది. కళాకారుల బృందం సభ్యులు వి శివసాయి, డి నాగేంద్రరావు తమ కళారూపాల ద్వారా ఆకట్టుకున్నారు.

## నవధాన్యాల సాగుతో ఎంతో మేలు

**పెదపారుపూడి :** నవ ధాన్యాల సాగుతో నేల తల్లికి ఎంతగానో మేలు జరుగుతుందని ట్రైనర్ గంగరాజు అన్నారు. పెదపారుపూడి మండలంలోని వింజరంపాడు గ్రామంలో ప్రకృతి వ్యవసాయ పిఎండిఎస్ ర్యాలీ గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా గంగరాజు మాట్లాడుతూ 32 రకాల విత్తనాలతో సాగు చేయడం ద్వారా నేలసారవంతమై జీవవైవిధ్యం, సేంద్రియ కర్బనం పెరుగుతుందన్నారు. పంటలకు అవసరమైన అన్ని రకాల పోషకాలు భూమికి అందుతాయన్నారు. అనంతరం గ్రామంలో ప్రకృతి వ్యవసాయంపై ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, రైతులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## 14న నులి పురుగుల నివారణ కార్యక్రమం

**ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా )**

ఆరోగ్యవంతమైన పిల్లల కోసం ఈ నెల 14న జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు, అంగన్వాడీ పిల్లలు, అన్ని సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులు ప్రతి ఒక్కరికి అల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా అందజేయాలని కలెక్టర్ పి.రంజిత్‌భాష వైద్య, విద్యాశాఖాధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లో జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. జిల్లా వ్యాప్తంగా 1 నుంచి 19 ఏళ్ల మధ్య వయస్సు గల వారికి అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు, సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు నులి పురుగుల నివారణకై అల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా ఇప్పించాలన్నారు. జిల్లాలో 1-19 సంవత్సరాల మధ్య వయస్సు గల వారిని 4,31,823 మందిని గుర్తించామన్నారు. ఈ సమావేశంలో డిఎంఅండ్ హెచ్ ఓ డా. జి.గీతాబాయి, డిఈఓ తహెరా సుల్తానా, ఐసిడిఎస్ పీడీ ఎస్.సువర్ణ, డి ఆర్ డి ఎ, పీడీ పిఎస్ఆర్ ప్రసాద్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖాధికారి ఫణి దూర్జటి తదితరులు పాల్గొన్నారు.

## డ్వాక్రా మహిళలకు పెరటి కోళ్లు పంపిణీ

**ప్రజాశక్తి-గన్నవరం**

డ్వాక్రా మహిళలకు చేయూత పథకం క్రింద పెరటి కోళ్లను గన్నవరం జెడ్పీటీసీ ఎలిజబెత్ రాణి చేతుల మీదుగా గురువారం ఏపీఎం కార్యాలయం వద్ద పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గన్నవరం మండల పరిషత్ వైఎస్ఆర్ క్రాంతి పథం కార్యాలయంలో డ్వాక్రా ఎపీఎం మాధవితో కలిసి మండలంలోని అన్ని గ్రామాల డ్వాక్రా మహిళలకు పెరటి కోళ్లు 60 యూనిట్లు పంపిణీ చేశామన్నారు. గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ నియోజకవర్గ స్థాయిలో ప్రభుత్వం నుండి అన్ని గ్రామాల డ్వాక్రా గ్రూపులకు అందేటట్లు చర్యలు తీసుకున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాణి, నాగలక్ష్మి, మాణిక్యం, పద్మశ్రీ పాల్గొన్నారు.

## రూ.20 లక్షల పరిహారం ఇవ్వాలి

**ప్రజాశక్తి - గుడివాడ**

మధ్యాహ్న భోజన కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ స్థానిక ఎంఇఒ బిఎస్‌సి శేఖర్ సింగ్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ప్రభుత్వం ద్వారా గ్యాస్ అప్లై చేస్తేనే పిల్లలకు జావ కాస్తామని తెలిపారు. ప్రభుత్వమే గ్యాస్ సప్లై చేయాలనీ, వంట పాత్రలు ఇప్పించాలనీ, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలనీ, ప్రతినెలా జీతం పడేటట్లు చూడాలనీ, గౌరవ వేతనం ఇవ్వాలని మెమొరాండంలో పేర్కొన్నారు. శ్రీకాకుళం జిల్లాలో వంట చేస్తూ అగ్ని ప్రమాదం గురై హాస్పటల్లో చికిత్స పొందుతూ మృతి చెందిన కార్మికురాలు రమాదేవి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 20 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లతా దేవి రామ్, తులసమ్మ, తిరుపతమ్మ, వెంకటేశ్వరమ్మ, పద్మావతి,సలోమి, అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి దశలవారీ ఆందోళన

**ప్రజాశక్తి-ఉయ్యూరు**

అపరిష్కృతంగా ఉన్న సమస్యలు పరిష్కారానికి దశలవారీగా ఆందోళనలు చేపడతామని రాష్ట్రప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ ఉయ్యూరు తాలూకా యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు కె.సాంబిరెడ్డి, హాసన్ అహ్మద్ తెలిపారు. అపరిష్కృత సమస్యల పరిష్కారం కోరుతూ దశలవారీ పోరాటంలో భాగంగా గురువారం సబ్‌ట్రెజరీ ఆఫీసర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పెన్షనర్లకు ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల మేర 1-7-2018 నుండి బకాయి ఉన్న డీఆర్ బకాయిలు సత్వరమే చెల్లించాలని కోరారు. బకాయిలతో పాటు ప్రస్తుతం బకాయి ఉన్న డీఆర్ విడుదలకు ఉత్తర్వులు జారీచేయాలని కోరుతున్నామన్నారు. 11వ పీఆర్సీ బకాయిలు వెంటనే చెల్లించి పే ఫిక్సే షన్ స్టేట్మెంట్స్ ఇవ్వాలన్నారు. 11వ పీఆర్సీలో ఉన్న పలు అసంబద్ధతలు సవరణకు ఆనామలీస్ కమిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్‌చేశారు. ఇటీవల పెన్షన్ చెల్లింపులో జాప్యం చేస్తున్నారని ప్రతినెలా ఒకటవ తేదీనే పెన్షన్ చెల్లించాలన్నారు. పెండింగ్లో ఉన్న మెడికల్ బిల్లులు వెంటనే చెల్లించాలని, పెన్షనర్లకు సంబంధించిన నాన్ ఫైనాన్సియల్ ఐటెమ్స్ విషయాలన్నీ సీఎఫ్ఎంఎస్‌కు సంబంధం లేకుండా సంబంధిత సబ్ ట్రెజరీలోనే పూర్తిచేసేందుకు తగు చర్యలు చేపట్టాలలని కోరారు. ఈ సమావేశంలో సత్యనారాయణ, కేవి విశ్వమోహన్ తదితరులు పాల్గొన్నారు.

**In the Court of the IInd Additional District & Sessions Judge (MACT) Amalapuram, East Godavari District**

**M.V.O.P. No. 81/2022**

Between:

Mamidipalli Saibabu ...*Petitioner*

AND

Kandregula Mohana Krishna and others ...*Respondents*

***Notice to Respondent:***

***R-2:*** D.Kaali Krishana, S/o. Ramulu, Hindu, age not known, D.No. 40-19-4, Pakeergudem, Vijayawada, Krishna District, Pin: 520010 (Insured of Motor Cycle bearing Regd. No. AP 16 BF 2856)

In the above M.V.O.P. No. 81/2022 the 2nd Respondent hearing date stand posted **to 31-03-2023 at 10.30 AM** before the 2nd Additional District and Sessions Judge, Amalapuram, E.G.Dt., Hence take notice that if you fail to appear before the said court on that day, the matter will be decided ex party in your absence.

***Hearing date: 31-03-2023***

**N.RAJASEKHAR,** Advocate

Amalapuram, E.G.Dist., Cell: 9849193665

Amalapuram Dt.27-02-2023

**In the Court of the IInd Additional District & Sessions Judge (MACT) Amalapuram, East Godavari District**

**M.V.O.P. No. 15/2021**

Between:

Chappidi Jaya Sri Pallamamba and another ...*Petitioners*

AND

Mallipudi Sai Kiran and Others ...*Respondents*

***Notice to Respondent:***

***R-2:*** Chintha Shivashankara Rao, S/o. Samba Siva Rao, Hindu, age not known, Door No. 2-50, Gullalamoda Village, Nagayalanka, Krishna District Pin: 521120 (Owner of Bajaj Pulsar Motor Cycle bearing Regd. No. AP 16 FH 4335)

In the above M.V.O.P. No. 15/2021 the 2nd Respondent hearing date stand posted **to 11-04-2023 at 10.30 AM** before the 2nd Additional District and Sessions Judge, Amalapuram, E.G.Dt., Hence take notice that if you fail to appear before the said court on that day, the matter will be decided ex party in your absence.

***Hearing date: 11-04-2023***

**N.RAJASEKHAR,** Advocate

Amalapuram, E.G.Dist., Cell: 9849193665

Amalapuram Dt.08-03-2023

**In the Court of the IInd Additional District & Sessions Judge (MACT) Amalapuram, East Godavari District**

**M.V.O.P. No. 79/2022**

Between:

Mamidipalli Venkateswari ...*Petitioner*

AND

Kandregula Mohana Krishna and Others ...*Respondents*

***Notice to Respondent:***

***R-2:*** D.Kaali Krishana, S/o. Ramulu, Hindu, age not known, D.No. 40-19-4, Pakeergudem, Vijayawada, Krishna District, Pin: 520010 (Insured of Motor Cycle bearing Regd. No. AP 16 FH 2856)

In the above M.V.O.P. No. 79/2022 the 2nd Respondent hearing date stand posted **to 31-03-2023 at 10.30 AM** before the 2nd Additional District and Sessions Judge, Amalapuram, E.G.Dt., Hence take notice that if you fail to appear before the said court on that day, the matter will be decided ex party in your absence.

***Hearing date: 31-03-2023***

**N.RAJASEKHAR,** Advocate

Amalapuram, E.G.Dist., Cell: 9849193665

Amalapuram Dt.01-03-2023

## ఫెర్టికేర్ ఐవిఎఫ్ సెంటర్ ప్రారంభం

**ప్రజాశక్తి-విజయవాడఅర్బన్:** సంతాన సాఫల్య చికిత్సలతో ప్రఖ్యాతిగాంచిన ఫెర్టికేర్ ఐవీఎఫ్ సెంటర్‌ను మొగల్‌రాజపురంలోని జమ్మిచెట్టు సెంటర్‌లో గురువారం పద్మశ్రీ పురస్కార గ్రహీత డాక్టర్ మంజుల అనగాని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంతానం భాగ్యం కోసం ఎదురుచూస్తున్న దంపతులకు ఫెర్టికేర్ అద్భుత అవకాశామన్నారు. ఫెర్టికేర్ మెడికల్ డైరెక్టర్లు డాక్టర్ ఉజ్వల్ జాస్తి, డాక్టర్ శ్రావణి మాట్లాడుతూ ఒంగోలులో 2021లో ఫెర్టికేర్ ఐవిఎఫ్ సెంటర్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. తమ రెండేళ్ల విజయ ప్రస్తానంలో 70 శాతం సక్సెస్ రేటుతో 500కి పైగా ఐవిఎఫ్ సైకిల్స్‌ను పూర్తిచేసినట్లు తెలిపారు. తమ వద్ద అత్యంత నిపుణులైన వైద్య సిబ్బంది అందుబాటులో ఉన్నట్లు తెలిపారు.

## రామాలయం పున:ప్రతిష్ట

**ప్రజాశక్తి-వన్‌టౌన్:** 46వ డివిజన్ కెయల్‌రావు నగర్ ప్రాంతంలోని శ్రీ రామచంద్రస్వామి వార్ల దేవస్థాన పునర్నిర్మాణానికి దేవాదాయ ధర్మాదాయ శాఖ రూ.20.75 లక్షలు మంజూరు చేయడంతో గురువారం ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు దేవాలయాన్ని పున:ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమంలో దుర్గగుడి పాలకమండలి అధ్యక్షులు కర్నాటి రాంబాబు, రాయన నరేంద్ర, వెన్నం రజనీ, సింహాచలం ట్రస్ట్‌బోర్డు డైరక్టర్ కూరాకుల నాగేశ్వరరావు, జలసూత్రం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయానికి శంకుస్థాపన

**ప్రజాశక్తి-భవానీపురం:** 42వ డివిజన్ హెచ్‌బి కాలనీలోని శ్రీ శివరామ క్షేత్రంలో నూతనంగా నిర్మించబోతున్న శ్రీ వాసవి కన్యకపరమేశ్వరి అమ్మవారి దేవాలయానికి గురువారం ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు, దేవాలయ అధ్యక్షులు జింకా చక్రధర్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. దేవాలయంలో

నిర్మించిన భోజనశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ రానున్న రోజుల్లో పశ్చిమ నియోజకవర్గంలో ఈ దేవాలయం ఒక ఒక పుణ్య క్షేత్రంగా అభివద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ శివరామ భక్తమండలి అధ్యక్షులు జింకా చక్రధర్, కార్యదర్శి పోలు సాంబశివరావు, కోశాధికారి గుగ్గిలం శివనాగ సుబ్రహ్మణ్య గుప్తా, కార్పొరేటర్లు పడిగపాటి చైతన్యరెడ్డి, గుడివాడ నరేంద్ర రాఘవ, వాసవీ అమ్మవారి దేవాలయ నిర్మాణ కమిటీ సభ్యులు అనంతుల ప్రభాకర్, సోము రమేష్, మిత్తింటి శారద పాల్గొన్నారు.

## గంజాయి కలిగిన ముగ్గురు అరెస్టు

**ప్రజాశక్తి-మైలవరం:** గంజాయి విక్రయిస్తున్న ఇద్దరిని పోలీసులు గురువారం అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను మైలవరం ఎన్‌ఫోర్స్‌మెంట్ సిఐ గిరిజ విలేకరులకు తెలిపారు. మైలవరానికి చెందిన తొమ్మండ్రు అక్షయ్‌కుమార్, పత్తిపాటి వెంకట్ కోట వెనుక ప్రదేశాలలో కొంతమందికి గంజాయి విక్రయిస్తున్నారు. పోలీసులకు అందిన సమాచారం మేరకు సిబ్బందితో దాడి చేసి వారి వద్ద నుండి రెండు కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరూ పాలిటెక్నిక్ చదువుతూ చదువు మధ్యలోనే ఆపేశారు. సంవత్సరం నుండి గంజాయి సేవిస్తూ చెడు వ్యసనాలకు బానిసలై గంజాయిని విక్రయిస్తున్నారు. వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆమె తెలిపారు.

**ప్రజాశక్తి-భవానీపురం:** ఈ నెల 8వ తేదీ రాత్రి 8 గంటల సమయంలో భవానీపురం పోలీస్ స్టేషన్ ఎస్ఐ బి.అనూష తన సిబ్బందితో వాహనాలు తనిఖీ చేపట్టారు. కబేళా సెంటర్ రామరాజ్య నగర్ రైలు కట్ట దగ్గర అనుమానాస్పదంగా ఉన్న షేక్ ఇమ్రాన్‌ను అదుపులోకి తీసుకొని తనిఖీ చేయగా అతని వద్ద 4.5 కిలోల గంజాయి లభించింది. న్యాయమూర్తి నిందితునిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచారు. 15 రోజుల పాటు రిమాండ్ విధించారు. భవానీపురం సిఐ ఎండి ఉమర్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# గర్భధారణ మధుమేహంపై అవగాహన అవసరం

- 15 శాతం మహిళలపై ప్రభావం
- రమేష్ హాస్పిటల్స్ ఎండోక్రైనాలజిస్టు డాక్టర్ రాకేష్ బొబ్బా
- నేడు గర్భధారణ మధుమేహ దినోత్సవం

**ప్రజాశక్తి-విజయవాడ అర్బన్**

గర్భం ధరించి ఉన్న మహిళల్లో వచ్చే అనేక రకాల సమస్యల్లో గర్భధారణ మధుమేహం ఒకటని, దీనిపై ప్రతి మహిళా అవగాహన కలిగి ఉండాలని డాక్టర్ రమేష్ హాస్పిటల్స్ ఎండోక్రైనాలజిస్టు డాక్టర్ రాకేష్ బొబ్బా అన్నారు. మార్చి 10న జాతీయ గర్భధారణ మధుమేహ దినోత్సవం (జెస్టేషనల్ డయాబెటీస్) సందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. గర్భధారణ మదుమేహంపై డాక్టర్ వి.శేషయ్య చేసిన పరిశోధనలకు, అలాగే ఆయన చేసిన కృషికి గుర్తుగా ఆయన జయంతిని పురష్కరించుకుని జాతీయ గర్భధారణ మధుమేహ దినోత్సవంగా జరుపుతున్నట్లు చెప్పారు. గర్భం ధరించి ఉన్న మహిళల్లో ఎవరైతే రెండో లేదా మూడో ట్రెమిస్టర్‌లో షుగర్ వ్యాధి మొదటిసారిగా నిర్ధారింపబడుతుందో దానిని గర్భధారణ మధుమేహం అంటారని తెలిపారు. గర్భం ధరించి ఉన్న మహిళల్లో వచ్చే అనేక రకాల సమస్యల్లో ఇది ఒకటని చెప్పారు. గర్భధారణ సమయంలో సుమారు 15 శాతం మహిళలపై ఇది ప్రభావం చూపుతుందన్నారు. చాలా సందర్భాల్లో ఈరకమైన మధుమేహం బిడ్డ పుట్టిన తరువాత పోతుందన్నారు. అయితే గర్భధారణ మధుమేహం ఉంటే కొన్నేళ్ల తర్వాత టైప్ -2 డయాబెటిస్ వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. జరాయువు హార్మోన్లు లేదా ప్రెగ్నెన్సీ సమయంలో బరువు పెరగడం, ఇన్సులిన్ నిరోధకత వంటివి ఇది రావడానికి ప్రథమ కారణాలుగా చెప్పవచ్చని తెలిపారు. దీనిని ఓరల్ గ్లూకోజ్ టోలరెన్స్ టేస్ట్ (ఒజిటిటి ) అనే రక్త పరీక్ష ద్వారా సులభంగా గుర్తించవచ్చని తెలిపారు. ముఖ్యంగా గర్భం ధరించి ఉన్న మహిళలు 24 నుండి 26 వారాల మధ్యలో ఈపరీక్షను తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. ఎవరిలో అయితే ఇది నిర్ధారణ అవుతుందో వారికి మెడికల్ న్యూట్రిషనల్ థెరపీ అంటే వారి శరీ బరువుకు తగినట్లు రోజుకు అవసరమైన క్యాలరీలను ఇవ్వాలన్నారు. అలాగే అవసరమైన వారిలో మెటార్మిన్ లేదా ఇన్సులిన్ వాడటం ద్వారా షుగర్ స్థాయిలను నియంత్రణలో ఉంచుకోవచ్చని తెలిపారు. గర్భధారణ సమయంలో వచ్చే డయాబెటిస్ వల్ల మహిళలు చాలా సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ముఖ్యంగా పుట్టబోయే శిశువు ఉండాల్సిన దానికంటే అధిక బరువుతో పుట్టడం, పూర్తిగా నెలలు నిండకుండానే ప్రసవించడం, ప్రసవం కష్టం కావడం, పుట్టిన వెంటనే శిశువుల్లో షుగర్ లెవల్స్ తగ్గిపోవం లేదా కాల్షియం లెవెల్స్ తగ్గడం వంటివి చూస్తామన్నారు. ఇది ఉన్నవారు ఇన్సులిన్‌ను వాడటం ఉత్తమమని, మాత్రలు వాడటం మంచిదికాదని అన్నారు. మాత్రలు శిశువుపై ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. కొంతమందిలో మెట్ఫార్మిన్ వంటి బేసిక్ మాత్రలే వాడవచ్చని తెలిపారు. ఎవరిలోనైతే గర్భధారణ సమయంలో షుగర్ వ్యాధి నిర్ధారణ అవుతుందో వారు వెంటనే నిపుణులైన ఎండోక్రైనాలజిస్టు వద్ద చికిత్స తీసుకోవడం ద్వారా తల్లి, పుట్టబోయే శిశువు ఇద్దరు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. గర్భధారణ సమయంలో షుగర్ వ్యాధి వచ్చిన తల్లికి పుట్టిన పిల్లల్లో ఎక్కువ మంది జీవితాంతం షుగర్ వ్యాధితో లేదా అధిక బరువుతో బాధపడే అవకాశాలు ఉన్నాయన్నారు. ఆరోగ్యకరమైన ఆహార పద్ధతులు నేర్పించడం ద్వారా, అలాగే శారీరక వ్యాయామం ప్రాముఖ్యత గురించి వివరించడం ద్వారా పుట్టిన పిల్లల్లో మధుమేహం, ఊబకాయం రాకుండా జాగ్రత్త పడవచ్చని తెలిపారు.

# వైభవంగా పసుపు కుంకుమ మహోత్సవం

**ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు:** శ్రీ తిరుపతమ్మ అమ్మవారి చిన్నతిరునాళ్ల ఉత్సవాల్లో భాగంగా మూడో రోజు గురువారం రాత్రి అత్యంత ప్రధాన ఘట్టమైన పుట్టింటి పసుపు కుంకుమ మహోత్సవం వైభవంగా జరిగింది. ముందుగా అనిగండలపాడు గ్రామంలోని అమ్మవారి వంశీకులు కొల్లా శ్రీనివాసరావు నివాసం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక తయారు చేసిన ప్రభపై పసుపు కుంకుమలను ఊరేగిస్తూ తీసుకొచ్చారు. డీసీపీ మేరీ ప్రశాంతి, ఎసిపి నాగేశ్వర్ రెడ్డి పర్యవేక్షణలో సీఐ నాగమురళి, ఎస్ఐ హరి, పోలీస్ సిబ్బంది ప్రత్యేకమైన రోప్ వే ఏర్పాటు చేసి మున్నేటి కాజ్ వే మీదుగా పోలీస్ స్టేషన్ సెంటర్ నుండి అమ్మవారి ఆలయానికి చేరుకున్న పసుపు కుంకుమలకు ఆలయ ఇఒ లీలాకుమార్, చైర్మన్ చెన్నకేశవరావు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సంప్రదాయ పద్ధతిలో పుట్టింటి వారికి ఆలయ అధికారులు పానకం ఇచ్చి సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మీకళ్యాణి, ఎంపిడిఒ ప్రసాదరావు పాల్గొన్నారు.

## చీరల పంపిణీ

**ప్రజాశక్తి-వన్‌టౌన్:** మహిళ దినోత్సవం వేడుకలు వన్‌టౌన్‌లోని న్యూ జనరేషన్ యూనిటీ ఆర్గనైజేషన్ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షురాలు రాజరాజేశ్వరీదేవి, జివి లక్ష్మి, పోలాసి దుర్గారాణి, దేవి పాల్గొని చిరు మహిళ ఉద్యోగస్తులకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని సంస్థ ఉపాధ్యక్షులు రాఘవేంద్రకుమార్, సంస్థ ఇంచార్జ్ జయలక్ష్మి పర్యవేక్షించారు.

## నేటి నుంచి రీజనల్ క్విజ్ ఛాంపియన్ షిప్

**ప్రజాశక్తి-వన్‌టౌన్:** రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఆధ్వర్యంలో కెబిఎన్ కళాశాల ప్రాంగణంలో ఈ నెల 10, 11 తేదీల్లో రీజనల్ క్విజ్ ఛాంపియన్ షిప్ పోటీలను నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు గురువారం తెలిపారు. ఏపీ ఉన్నత విద్యామండలి రాష్ట్ర వ్యాపితంగా క్విజ్ పోటీలను నిర్వహిస్తుందని పేర్కొన్నారు. అందులో భాగంగా తొలి దశలో ప్రాంతీయ స్థాయిలో పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కష్ణా, గుంటూరు, ప్రకాశం, పశ్చిమ గోదావరి జిల్లాలకు చెందిన వివిధ కళాశాలలు విద్యార్థులు హాజరవుతారని పేర్కొన్నారు. పోటీలు ప్రిలిమ్స్, క్వాలిఫెయింగ్, క్వార్టర్ ఫైనల్స్‌గా మూడు దశల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రాంతీయ స్థాయిలో విజేతలుగా నిలిచిన విద్యార్థులు సెమీఫైనల్ పోటీల్లో పాల్గొనాల్సి ఉంటుందని వివరించారు.

# కొండపల్లి బొమ్మల సొసైటీలో వర్క్‌షాపు ప్రారంభం

**ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం:** హస్తకళల ఎగుమతి ప్రోత్సాహక సంస్థ (ఈపిసిహెచ్), అంతర్జాతీయ లేస్ ట్రేడ్ సెంటర్ సంయుక్తంగా నిర్వహించనున్న గురుశిష్య హస్త శిల్ప పరిశిక్షన్ మూడు నెలల వర్క్‌షాప్ కార్యక్రమాన్ని కొండపల్లి బొమ్మల సొసైటీ కార్యాలయంలో ఈపిసిహెచ్ ఇండియా దక్షిణాది రాష్ట్రాల సంచాలకులు కలవకొలను నాగ తులసిరావు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాస్టర్ క్రాఫ్ట్ పర్సన్ చూపిన విధంగా కొండపల్లి బొమ్మలు తయారీలో నైపుణ్యం పెంచుకొని అంతరాష్ట్రీయ స్థాయిలో ఎగుమతికి బొమ్మలను తీర్చిదిద్దాలన్నారు. 28వ డివిజన్ కౌన్సిలర్ బాడిశ నాగరాజకుమారి (కౌసర్‌బేగం) మాట్లాడుతూ వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవడానికి ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం శిక్షణ పొందుతున్న కళాకారులకు టూల్ కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జౌళి

మంత్రిత్వ శాఖ డిసిహెచ్ హెచ్‌పిఓ సువర్చల, అంతర్జాతీయ లేస్ ట్రేడ్ ఎగ్జిక్యూటివ్ చినిమిల్లి దివాకర్, కొండపల్లి సీనియర్ కళాకారులు కేశవచారి నాగబాబు, ధరణికోట సూర్యప్రకాశరావు పాల్గొన్నారు.

## ఉచితంగా డిక్షనరీలు పంపిణీ

**ప్రజాశక్తి-నందిగామ:** జర్నలిస్టులు, విన్ఫినిత్ లీడర్స్ ఆధ్వర్యంలో గత పదిహేను రోజులుగా విజయవంతం నడుపుతున్న ఉచిత స్పోకెన్ ఇంగ్లీషు క్లాసులను సద్వినియోగం చేసుకోవాలని కాకతీయ అపోలో విద్యా సంస్థల అధినేత కాపా రవీంద్రనాథ్ పేర్కొన్నారు. తరగతులకు హాజరవుతున్న అభ్యర్థులకు గురువారం రవీంద్రనాథ్ చేతుల మీదుగా ఉచితంగా డిక్షనరీలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంఓల జర్నలిస్టుల వెల్ఫేర్ అసోసియేషన్ జాతీయ ఉపాధ్యక్షులు పఠాన్ మీరాహుస్సేన్‌ఖాన్, ఎపిడబ్ల్యుజెఎఫ్ నాయకులు ఆకుల వెంకటనారాయణ, విన్ఫినిత్ లీడర్స్ పి.వీరబాబు, మరియ, నివాస్ హైస్కూలు ప్రధానోపాధ్యాయులు సిస్టర్ మాధురి తదితరులు పాల్గొన్నారు.

## రెండు ద్విచక్ర వాహనాలు మాయం

**ప్రజాశక్తి-భవానీపురం:** భవానీపురం పరిధిలో రెండు వేర్వేరు ప్రాంతాల్లో ఈ నెల 4, 5 తేదీల్లో రెండు ద్విచక్ర వాహనాలు చోరీకి గురైన సంఘటనపై గురువారం పోలీస్‌స్టేషన్‌లో కేసులు నమోదయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల మేరకు సయ్యద్ మస్తాన్ వలీ కబేళా సెంటర్‌లో సప్తగిరి గ్రామీణ బ్యాంక్ ఎదురుగా నివాసం ఉంటూ కార్ ఎలక్ట్రీషియన్‌గా పని చేస్తున్నాడు. ఈ నెల 4వ తేదీ రాత్రి తన యాక్టివా ద్విచక్ర వాహనాన్ని ఇంటి ముందు పార్కు చేసి మరునాడు ఉదయం చూసుకోగా కనిపించలేదు. అలాగే బాణావత్ శివకుమార్ కబేళా రోడ్డు రోటరీనగర్‌లో నివాసం ఉంటూ కార్ డ్రైవింగ్ చేసుకుంటూ జీవిస్తుంటాడు. ఈ నెల 5వ తేదీ రాత్రి తన హీరో హోండాను ఇంటి ముందు పార్కింగ్ చేసి మర్నాడు చూసే సరికి ద్విచక్ర వాహనం కనిపించలేదు. దీంతో బాధితుల ఫిర్యాదు మేరకు డిఎస్ఐ జివివి సత్యనారాయణ కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.